## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 251 గురువారం, ఏప్రిల్ 10, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## 'కేసీఆర్‌ది సాగు భాష.. రేవంత్‌ది చావు భాష'

రేవంత్ పాలన గురించి ప్రజలకు అర్థమైంది: హరీశ్

## దేశానికి ఆదర్శంగా కులగణన

కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం

వారి వాటా వారికి దక్కడంలో అవకాశం

అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి

రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్

అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్





## తిరుపతి-కాట్పాడి ట్రాక్ డబ్లింగ్‌పై ప్రధాని మోదీ ట్వీట్.. చంద్రబాబు

తిరుపతి-కాట్పాడి రైలు మార్గం డబ్లింగ్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

రూ. 1,332 కోట్ల నిధులు మంజూరు

ఏపీ, తమిళనాడు మధ్య రద్దీని తగ్గిస్తుందన్న మోదీ

వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్న చంద్రబాబు

తిరుపతి–పాకాల–కాట్పాడి రైలు మార్గాన్ని డబ్లింగ్ చేసేందుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. కేంద్ర మంత్రివర్గం తిరుపతి–పాకాల–కాట్పాడి రైల్వే మార్గాన్ని డబ్లింగ్ చేసేందుకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య రద్దీని తగ్గించడంతోపాటు, యాత్రికులు, పర్యాటకులకు రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని మోదీ వివరించారు. అంతేకాకుండా సరుకు రవాణా సామర్థ్యాన్ని కూడా పెంచుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో

(మిగతా 2వ పేజీలో)

# బ్రిటిషర్ల కంటే బీజేపీ డేంజర్: సీఎం రేవంత్

వల్లభాయ్ పటేల్‌తో హృదయపూర్వక బంధం

మోదీ గ్యారంటీ దేశాన్ని విభజించడమే..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా



హైదరాబాద్: బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు చాలా ప్రమాదకరమైన వారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్లను తరిమి కొట్టినట్లే రాహుల్‌గాంధీ నాయకత్వంలో మనమంతా దేశంలో బీజేపీని ఓడించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ ఆలోచన విధానాన్ని కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ నేతృత్వంలో ముందుకు తీసుకుని వెళ్తుంటే.. ప్రధానమంత్రి మోదీ మాత్రం దేశ వ్యాప్తంగా గాడ్సే విధానాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సదస్సు 'న్యాయ్‌పథ్'లో బుధవారం సీఎం ప్రసంగించారు. 'గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉంది. దేశ ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణకు రాలేదు. అప్పుడు మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్‌తో మాకు హృదయపూర్వక బంధం ఉంది. వల్లభాయ్ పటేల్ మాకు స్వాతంత్ర్యం ఇస్తే.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని అందించారు. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒకటే చెబుతున్నా. మేము బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనివ్వం..అడ్డుకుంటాం. వారిని ఎవరూ క్షమించరు' అని రేవంత్ అన్నారు. 'రాహుల్‌గాంధీ తెలంగాణలోని రైతులకు ఇచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి 10 నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ అమలు చేసి చూపించింది. మరో హామీ అయిన కులగణనను కూడా పూర్తి చేశాం. కేంద్రం జనగణనతో పాటు కుల గణన చేయాలనే డిమాండ్‌పై లోక్‌సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వకుండా రాహుల్‌గాంధీని మోదీ ప్రభుత్వం అడ్డుకుంది. మరోవైపు ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. ఏడాదికి రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని

(మిగతా 2వ పేజీలో)



## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దు

గతంలోనే సస్పెండ్ చేసిన ఆర్‌పీఓ

ఇటీవల రెడ్‌కార్నర్ నోటీసు జారీచేసిన ఇంటర్‌పోల్

దీని ఆధారంగా రద్దుకు సిఫార్సు చేసిన హైదరాబాద్ పోలీసులు

సానుకూలంగా నిర్ణయం తీసుకున్న పాస్‌పోర్టు అధికారులు

హైదరాబాద్: అక్రమ ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దు అయ్యింది. ఈయనపై ఇటీవల ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. దీని ఆధారంగా

(మిగతా 2వ పేజీలో)

# టారిఫ్‌లకు ట్రంప్ బ్రేక్

చైనా మినహా మిగిలిన దేశాలకు 90 రోజుల విరామం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆకస్మిక నిర్ణయం

డ్రాగన్‌కు మాత్రం సుంకాలు 125 శాతానికి పెంపు

యూఎస్‌పై 84 శాతం సుంకాలు: చైనా

నేటినుంచే అమల్లోకి వస్తాయని ప్రకటన




బీజింగ్/వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉన్నట్టుండి వెనక్కు తగ్గారు. తన ఎడాపెడా టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచ మార్కెట్లు కుదేలవడమే గాక ఆర్థిక మాంద్య పరిస్థితులు తలెత్తడంతో పునరాలోచనలో పడ్డారు. చైనా మినహా 75 పై చిలుకు దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్టు బుధవారం ప్రకటించారు. "ఆ దేశాలు చైనా మాదిరిగా మాపై తిరిగి ప్రతీకార చర్యలకు పాల్పడలేదు. పైగా టారిఫ్‌లపై మాతో చర్చలకు ముందుకొస్తున్నాయి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా" అని సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. దాంతో భారత్ సహా ఆయా దేశాలకు తాత్కాలికంగా ఊరట లభించింది. భారత్‌పై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాలు విధించడం తెలిసిందే. లెసొతో (50 శాతం), మడగాస్కర్ (47), వియత్నాం (46), తైవాన్ (32), దక్షిణ కొరియా (25), జపాన్, ఈయూ (20) తదితర దేశాలపైనా భారీగా వడ్డించారు. బుధవారం అమల్లోకి వచ్చిన ఈ సుంకాలు 24 గంటలు కూడా గడవకముందే వాయిదా పడ్డాయి. అయితే ఆ దేశాలన్నింటిపైనా 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ మాత్రం కొనసాగుతుందని ట్రంప్


(మిగతా 2వ పేజీలో)

# కోలుకుంటున్న మార్క్ శంకర్

మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స

కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు

మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు



అమరావతి,ఏప్రిల్9 : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు–చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా

(మిగతా 2వ పేజీలో)

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

## కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం

## వారి వాటా వారికి దక్కడంలో అవకాశం

## అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి

## రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్

## అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్



అహ్మదాబాద్,ఏప్రిల్9 : కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు

పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్సరే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# టారిఫ్‌లకు ట్రంప్ బ్రేక్




స్పష్టం చేశారు. చైనాపై మాత్రం ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "మాపట్ల, ప్రపంచ మార్కెట్ల పట్ల చైనా ఏమాత్రమూ గౌరవం చూపలేదు. పట్టు వీడి దిగి రావాల్సింది పోయి అర్థం లేని దూకుడుకు పోయింది" అంటూ తీవ్రంగా ఆక్షేపించారు. చైనాపై ఇప్పటికే విధించిన 104 శాతం సుంకాలను ఏకంగా 125 శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు. అవి తక్షణం అమల్లోకి వచ్చాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఒక దేశంపై అమెరికా విధించిన అత్యధిక సుంకాలు ఇవే కావడం విశేషం! ట్రంప్ దూకుడుపై తామేమీ చేతులు ముడుచుకు కూచోబోమన్న డ్రాగన్ దేశం అన్నంత పనీ చేసింది. అమెరికాపై మరో 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించింది. "ఇప్పటికే ప్రకటించిన 34 శాతంతో కలిపి గురువారం నుంచి అమెరికా ఉత్పత్తులన్నింటి మీదా 84 శాతం సుంకాలు వసూలు చేస్తాం. అవి గురువారం నుంచే అమల్లోకి వస్తాయి" అని పేర్కొంది. దాంతో పెద్దన్నల పోట్లాట కాస్తా ముదురు పాకాన పడింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దాదాపు సగం మేరకు వాటా ఉండే అమెరికా, చైనా టారిఫ్‌ల యుద్ధం తారస్థాయికి చేరింది. మరోవైపు అమెరికా దిగుమతి చేసుకునే అన్నిరకాల ఆటో ఉత్పత్తులపైనా గత గురువారం నుంచే 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఇది ప్రస్తుతానికి కార్లపై మాత్రమే వసూలవుతున్నా మే 3 నుంచి ఆటో విడిభాగాలకూ వర్తించనుంది. దీనికి ప్రతీకారంగా అమెరికా ఆటో ఉత్పత్తులపై బుధవారం నుంచే 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు కెనడా కూడా ప్రకటించింది.

### తగ్గే ప్రసక్తే లేదు: చైనా

అమెరికా దుందుడుకు చర్యలను దీటుగా ఎదుర్కొంటామని, ఈ విషయంలో తగ్గే ప్రసక్తే లేదని చైనా కుండబద్దలు కొట్టింది. ఆ దేశంపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్టు చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్‌ను ఉటంకిస్తూ అధికార వార్తా సంస్థ జిన్‌హువా వెల్లడించింది. అంతేకాదు, "ఇప్పటికే ప్రకటించినట్టు మరో 12 యూఎస్ కంపెనీలను ఎగుమతి నియంత్రణ జాబితాలో చేరుస్తున్నాం. వీటితో పాటు మా అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ తైవాన్‌కు ఆయుధాల విక్రయం వంటి చర్యలకు దిగిన ఆరు అమెరికా సంస్థలను అనుమానాస్పద జాబితాలో చేరుస్తున్నాం" అని కమిషన్ ప్రకటించింది. అమెరికాది ఫక్తు ఏకపక్ష పోకడ అని దుయ్యబడుతూ చైనా శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఇరుదేశాల కీలక ప్రయోజనాలను పరస్పరం గౌరవించుకుంటూ సాగాల్సింది పోయి మతిలేని నిర్ణయాలు తీసుకుంటోందంటూ తూర్పారబట్టింది. అమెరికా టారిఫ్‌లను తీవ్ర తప్పిదంగా అభివర్ణించింది. అవి చైనా హక్కులను, ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయంటూ దుయ్యబట్టింది. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థలో బుధవారం అదనపు దావా కూడా వేసింది.

### హాలీవుడ్ సినిమాలపై నిషేధం

అమెరికాపై మరిన్ని ప్రతీకార చర్యలకు చైనా సన్నద్ధమవుతోంది. అందులో భాగంగా హాలీవుడ్ సినిమాలపై కూడా నిషేధం విధించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే వందలాది కోట్ల డాలర్ల విలువైన చైనా మార్కెట్ హాలీవుడ్‌కు దూరమవుతుంది. ఆ పరిశ్రమకు ఇది పెద్ద దెబ్బే" అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమెరికా తర్వాత ప్రపంచంలో రెండో అతి పెద్ద సినీ మార్కెట్ చైనాయే. దీనితోపాటు అమెరికాపై చైనా పరిశీలనలో ఉన్న ఇతర ప్రతీకార చర్యలు...

చైనాతో వ్యాపారం చేస్తున్న అమెరికా సేవా రంగ సంస్థలపై ఆంక్షలు, నిషేధాలు సోయాబీన్ తదితర అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారీ సుంకాలు చైనాలో ఉన్న అమెరికా కంపెనీలపై అనుచిత మేధో సంపత్తి లబ్ధి అభియోగాలపై విచారణ

### ఈయూ అదనపు టారిఫ్‌లు

బ్రసెల్స్: అమెరికాకు యూరోపియన్ యూనియన్ కూడా మరో సుంకాల షాకిచ్చింది. ఈయూ స్టీల్, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ విధించిన 25 సుంకాలకు ప్రతీకార చర్యలు ప్రకటించింది. ఏకంగా 2,300 కోట్ల డాలర్ల విలువైన అమెరికా ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తున్నట్టు బుధవారం పేర్కొంది. ఇవి దశలవారీగా అమల్లోకి వస్తాయి. ఉత్పత్తుల పేర్లు చెప్పకపోయినా, కొన్నింటిపై ఏప్రిల్ 15 నుంచి, మరికొన్నింటిపై మే 15, ఇంకొన్నింటిపై డిసెంబర్ 1న సుంకాల వసూలు మొదలవుతుందని వివరించింది. "ఈయూపై అమెరికా సుంకాలు అన్యాయం ఇరుపక్షాలకే గాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకే హానికరం కూడా" అంటూ ఈయూ ఎగ్జిక్యూటివ్ కమిషన్ దుయ్యబట్టింది. అమెరికా, ఈయూ వార్షిక వర్తక విలువ ఏకంగా 1.8 లక్షల కోట్ల డాలర్లు కావడం విశేషం! ఈ నేపథ్యంలో ట్రంప్‌కు హెచ్చరికగా మాత్రమే తాజా సుంకాలను ప్రకటించినట్టు భావిస్తున్నారు. ఈయూ ఉత్పత్తులన్నింటిపైనా ట్రంప్ 20 శాతం సుంకాలు విధించడం తెలిసిందే.

### దేశాలన్నీ కాళ్ల బేరానికి: ట్రంప్

తన టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచ దేశాలు విలవిల్లాడుతున్నాయని ట్రంప్ చెప్పుకున్నారు. "టారిఫ్‌లను తప్పించుకునేందుకు ఏం చేయడానికైనా సిద్ధమంటున్నాయి. దయచేసి ఒప్పందం చేసుకుందామంటూ కాళ్లబేరానికి వస్తున్నాయి" అంటూ గొప్పలు పోయారు. ఆ క్రమంలో ఓ బూతు పదాన్నీ అధ్యక్షుడు ఉపయోగించారు!


# 'కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్‌ది చావు భాష'

## రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది: హరీశ్



హైదరాబాద్ : దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయంతం చేయాలని సంగారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డిలో బీఆర్ఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్రం మొత్తం ప్రస్తుతం కేసీఆర్ వైపు చూస్తోంది. రేవంత్ రెడ్డి పాలన గురించి ప్రజలకు అర్థమైంది. ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లు చేస్తున్నారు. జీవో 58,59ను కాంగ్రెస్ ప్రభుత్వం బొంద పెట్టింది. రైతు రుణమాఫీ, 4వేల ఫించను సహా సంక్షేమ పథకాలన్నీ మూలన పడ్డాయి. 13 లక్షల పేదల పిల్లలకు కళ్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. రేవంత్ మాయ మాటలతో మోసం చేశారు. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ పడగొట్టారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ గ్రోత్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్,ఇతర ఆదాయాలు తగ్గిపోయాయి.కేసీఆర్ చెట్టు పెడితే రేవంత్ రెడ్డి చెట్లు నరికాడు. చివరికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 4వందల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని, అడవిలోని మూగజీవులను చంపిన శాపం రేవంత్‌దే. కేసీఆర్‌ది సాగు భాష..రేవంత్ రెడ్డిది చావు భాష.ఢిల్లీలో ధర్నా,సమావేశం పెడితే రేవంత్ రెడ్డి పిలిస్తే రాహుల్ గాందీ రాలేదు.రేవంత్ పాలన ఆగమాగం అయ్యింది.. మంత్రులే ఆయన మాట వినే పరిస్థితి లేదు.దేవుని మీద ఒట్టు పెట్టి.. దేవుణ్నే మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం కునారిల్లిపోయింది. అన్ని వర్గాలు దివాళా తీశారు. మెట్రో రైలు, ఫార్మా ప్రాజెక్టులు ముందుకు సాగటం లేదు.కాంగ్రెస్ పాలనలో తాగునీరు, కరెంటు కష్టాలు మొదలయ్యాయి.ఏడాది తిరగకుండానే లక్షా50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌ది. పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారింది.. ధాన్యాగారంగా మారింది. ప్రజలు ప్రస్తుతం కేసీఆర్‌ను కోరుకుంటున్నారు. వరంగల్ జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి' అని పిలుపు నిచ్చారు.

# తిరుపతి-కాట్పాడి ట్రాక్ డబ్లింగ్‌పై ప్రధాని మోదీ ట్వీట్.. చంద్రబాబు



రైల్వే సదుపాయాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ట్వీట్ పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. "తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ. 1,332 కోట్లు మంజూరు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు, కేంద్ర మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టుతో తిరుపతి బాలాజీ ఆలయం, శ్రీకాళహస్తి శివాలయం , చంద్రగిరి కోట వంటి పవిత్ర స్థలాలను అనుసంధానం చేసేందుకు వీలవుతుంది. అంతేకాకుండా, ఇది వేలూరు, తిరుపతి వంటి విద్యా, వైద్య కేంద్రాలకు రాకపోకలను సులభతరం చేస్తుంది. ఇది వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, సిమెంట్, ఉక్కు పరిశ్రమల వృద్ధిని వేగవంతం చేస్తుంది. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు, ఈ లైన్ కనెక్టివిటీ, అభివృద్ధి యొక్క కొత్త శకానికి నాంది పలుకుతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# బ్రిటిషర్ల కంటే బీజేపీ డేంజర్: సీఎం రేవంత్



గాలికి వదిలేశారు. రెండు కోట్ల మందికి రాకపోయినా మోదీ, అమిత్‌షాలకు మాత్రం పదవులు వచ్చాయి. రైతులు కనీస మద్దతు ధర, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 15 నెలలపాటు ఆందోళన చేసినా మోదీ ప్రభుత్వం కనీసం వారితో చర్చలు కూడా జరపలేదు. మోదీ మణిపూర్‌లో మంటలు రాజేశారు. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం చేశారు. మోదీ గ్యారంటీ దేశాన్ని విభజించడమే. కానీ రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో పేరిట 150 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు.

### బీజేపీ ఓటమికి కంకణబద్ధులై వెళ్లాలి

దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ ఎన్నో ఆందోళనలు చేసినా.. ఆయనపై ఏనాడూ లాఠీ ఎత్తలేదు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన ఆరునెలల్లోనే గాడ్సేలు తూటాలు పేల్చి ఆయన్ను పొట్టన పెట్టుకున్నారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు, మోదీ ఆలోచన విధానాన్ని అడ్డుకునేందుకే మనమంతా ఇక్కడ ఏకమయ్యాం. ఇక్కడకు వచ్చిన ప్రతి నాయకుడు, కార్యకర్త రానున్న ఎన్నికల్లో బీజేపీని ప్రతిచోటా ఓడించేలా కంకణబద్ధులై వెళ్లాలి. గాడ్సే భావజాలాన్ని ప్రచారం చేస్తున్న ప్రధాని మోదీని, బీజేపీని అడ్డుకుని దేశాన్ని రక్షించాల్సిన అవసరం అందరిపైనా ఉంది..' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దు

పాస్‌పోర్టు రద్దు చేయాలని కోరుతూ హైదరాబాద్ పోలీసులు రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయానికి (ఆర్‌పీఓ) లేఖ రాశారు. దీంతో ప్రభాకర్‌రావు పాస్‌పోర్టును రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

### గత ఏడాది మార్చిలో పరారీ...

టి.ప్రభాకర్‌రావు 2023 డిసెంబర్ 4న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూసిన వెంటనే తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. అక్రమ ఫోన్‌ట్యాపింగ్ కేసు, తదితర పరిణామాలను గమనించిన ఆయన గత ఏడాది మార్చిలో తిరుపతి వెళ్లి అటు నుంచే చెన్నై మీదుగా అమెరికా వెళ్లిపోయారు. తనపై అరెస్టు వారెంట్ జారీ చేయొద్దంటూ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన సమయంలో ప్రభాకర్‌రావు తాను వైద్యం కోసం అమెరికా వచ్చానని, షెడ్యూల్ ప్రకారం 2024 జూన్ 26న తిరిగి వస్తానంటూ వివరణ ఇచ్చారు. ఆపై జూలైలో ఈ%-%మెయిల్ ద్వారా దర్యాప్తు అధికారి రాసిన లేఖలో తన ఆరోగ్యం మరింత క్షీణించిందని, ఇప్పట్లో తిరిగి రాలేనని స్పష్టం చేశారు.

### అప్పుడు ఇంపౌండ్...ఇప్పుడు క్యాన్సిల్

రాష్ట్ర పోలీసులు తొలుత ఆర్‌పీఓ ద్వారా ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు ఇంపౌండ్ (సస్పెన్షన్) చేయించారు. ఆపై పాస్‌పోర్టు పూర్తిగా రద్దు చేయాలంటూ మరో ప్రతిపాదన పంపారు. ఈ ఫైల్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్‌లో ఉండగానే, ప్రభాకర్‌రావు తన న్యాయవాదుల ద్వారా పాస్‌పోర్టు ఇంపౌండ్ చేయడాన్ని ఎంఈఏ జాయింట్ సెక్రటరీ వద్ద సవాల్ చేశారు. ఓ వ్యక్తిపై చార్జిషీట్ దాఖలు కావడం, న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం, బెయిలబుల్ వారెంట్ జారీ కావడం జరిగితేనే పాస్‌పోర్టు రద్దుకు ఆస్కారముంది. ప్రభాకర్‌రావు విషయంలో ఈ మూడూ ఉండటంతోపాటు ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు కూడా జారీ చేసింది. దీని ఆధారంగా పోలీసులు ఆర్‌పీఓకు మరో లేఖ రాయడం ద్వారా ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దు చేయించారు. ప్రభాకర్‌రావు పాస్‌పోర్టు రద్దయిన సమాచారం ఎంఈఏ, ఇమిగ్రేషన్ అధికారుల వద్ద మాత్రమే ఉంటుంది. ఆయన అమెరికా నుంచి మరో దేశానికి రాకపోకలు సాగించినా గుర్తించలేరు. కేవలం పాస్‌పోర్టు పేజీలు అయిపోవడం, గడువు తీరిపోవడం, పోగొట్టుకోవడం వంటివి జరిగితే.. ఆ దేశంలో ఉన్న భారత రాయబార కార్యాలయానికి వెళ్లినప్పుడు మాత్రమే అధికారులు దాన్ని స్వాధీనం చేసుకుంటారు. ఆపై ఎమర్జెన్సీ సర్టిఫికెట్ జారీ చేయడం ద్వారా బలవంతంగా భారత్‌కు పంపుతారు. అలా కాకుంటే ప్రభాకర్‌రావు తనంతట తానుగా తిరిగి వస్తే...ఎల్ఓసీ మాదిరిగా విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు పట్టుకొని పోలీసులకు అప్పగిస్తారు. దీంతో పోలీసులు ప్రభాకర్‌రావును అమెరికా డిపోర్టేషన్‌కు (బలవంతంగా తిప్పిపంపడం) సన్నాహాలు చేస్తున్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) ద్వారా ఆ దేశ ఏజెన్సీలను సంప్రదించి రెడ్‌కార్నర్ నోటీసుతోపాటు ఇతర వివరాలు అందిస్తున్నారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు

సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.



## డిఆర్ఓ ఏకా మురళిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాలతో సత్కరించిన ఎస్సీ నాయకులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 9, పల్నాడు జిల్లా, నరసరావుపేట.

నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ లోని డిఆర్ఓ కార్యాలయం నందు జిల్లా రెవిన్యూ అధికారి మరియు జిల్లా అదనపు మెజిస్ట్రేట్ ఏకా మురళి నీ మాచర్ల నియోజకవర్గ టీడీపీ, ఎస్సీ నాయకులు 9.4.2025 అనగా బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి రవి, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుకుక్కమూడి ప్రసాద్ పల్నాడు జిల్లాలోని ఎస్సీ సమస్యలను డిఆర్ఓ దృష్టికి తీసుకువెళ్లగా డిఆర్ఓ సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. డిఆర్ఓను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడి రవి ,దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు మరియురాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడీ ప్రసాద్, జమ్మలమడక టిడిపి మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు తదితరులు ఉన్నారు.





## ప్రజా సమస్యలపై స్పందించకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 9, వెల్దుర్తి. ప్రజా సమస్యలపై స్థానిక అధికారులు స్పందించ కుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను హెచ్చరించారు. బుధవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ... న్యాయపరమైన ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారికి సూచించారు. అలా చేయని అధికారులపై సీరియస్ యాక్షన్ తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు.



## తాటి ముంజలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 9.

వేసవిలో లభించే తాటి ముంజలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి వాటిల్లో...తాటి ముంజల్లో విటమిన్స్ ఐరన్, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, థయామిన్, రోబో ఫ్లేవిస్, నియాసిస్, బీ కాంప్లెక్స్ వంటివి ఉండి అనారోగ్య సమస్యల నుంచి కాపాడుతాయి. అలాగే తాటి ముంజల్లో ఉండే నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల వడదెబ్బ తగలకుండా శరీరాన్ని చల్లబరుస్తాయి. అంతేకాకుండా డీహైడ్రేషన్‌కు గురికాకుండా చేస్తాయి. తప్పకుండా వేసవిలో దొరికే ముంజలను తిని ఆరోగ్యాన్ని కాపాడుకోండి.



## రాములు గుడిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి మండలంలోని సిబ్యాల గ్రామం, పాతఅనుమ్ పల్లి లోని శ్రీరాములగుడిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి, ఉత్తమ కమ్యూనిస్టు చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతి సందర్భంగా

### ఆయనకు ఘనంగా పూలదండలతో నివాళులర్పించిన సిపిఐ నాయకులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 9, నరసరావుపేట, పల్నాడు జిల్లా.





అమరజీవి ఉత్తమ కమ్యూనిస్ట్, భారత స్వాతంత్ర్య సమరయోధుడు సౌమ్యవాది, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతులు మరియు కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు మరియు నరసరావుపేట నియోజకవర్గం కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు కొనియాడారు. బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఉత్తమ కమ్యూనిస్టుగా సేవలందించారని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో ముఖ్య పాత్ర పోషించి నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతులు కార్మికుల హక్కుల కోసం ఉద్యమించారని వారు అన్నారు. చంద్ర రాజేశ్వరరావు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేసే రైతుల తరఫున ఎన్నో పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. 1974లో సోవియాట్ యూనియన్ అతనికి ఆర్డర్ ఆఫ్ లెనిన్ అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రధానం చేసిందని ఇది అతని కమ్యూనిస్టు ఉద్యమం సేవలకు గుర్తింపుగా లభించిందని వారు అన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు గొప్పదనంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లేవారని వారు అన్నారు. దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్లేవాడని, ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునేవాడని వారు తెలిపారు. మానవతావాది అయిన రాజేశ్వరరావు పార్టీ కార్యాలయాలలో పనిచేసే చిన్న కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరించేవారని వారు కొనియాడారు. అలాంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు యువ కమ్యూనిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, తాడికొండ ఏరియా సెక్రెటరీ ముప్పాళ్ళ శివశంకర్రావు, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, చావా వెంకటేశ్వరరావు, నడిపినేని వెంకటరావు, దీనమ్మ, మాధవరావు, కాసా వీరయ్య, కొండలు పాల్గొన్నారు.

# 296, 388 జిఓ పట్టాలు రిజిస్ట్రేషన్స్ చేయాలి

### జిఓ నెం 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరుచేయాలి

### చినగదిలి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నాలో

### -సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్




జనసముద్రం న్యూస్, మద్దెలపాలెం,విశాఖపట్నం,ఏప్రిల్9 మధురవాడ, ఆరిలోవ ప్రాంతాల్లో లక్షలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని, జిఓ 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విశాఖ రూరల్ తహశీల్ధార్ కార్యాలయం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్‌కోసం వేలాదిమందితో ఆందోళన చేపట్టింది. ఈ ధర్నాకు ముందు డ్కెరీఫాం జంక్షన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన చేపట్టింది. ఈ ధర్నాలో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వభూముల్లోనూ, పోరంబోకు స్థలాల్లోనూ, కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ రేకులు షెడ్, శ్లాబులు వేసుకొని జీవిస్తున్నావారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబా తలదాచుకోవడానికి ప్రభుత్వ సొంతంటి కళ ఎలాగూ నెరవేర్చలేకపోతున్నదని, కనీసం పేదలు వేసుకున్న ఇళ్ళకు పట్టా కాగితం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. నేడు ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నామని ఆర్భాటం, జివోలు తప్ప వాటిని పేదవాడికి అమలు చేయడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 2015 ఆగస్టులో జిఓ నెం 296 ప్రకారం కొంతమందికి పట్టాలు జారీచేయగా మరికొంతమందికి 2017 సెప్టెంబరులో 100 చ.గ.లు లోపు ఉన్నవారికి ఉచిత పట్టా, 100 చ.గ.దాటేవారికి మార్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి మోసగించడంతో వైసిపిని ఓడిరచి నేడు టిడిపి కూటమికి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరారు. పట్టా రిజిస్ట్రేషన్ అయితే పట్టాదారుని తదనంతరం పిల్లల పేరుకు మారడంతో పాటు వారి కుటుంబ అవసరాలకోసం బ్యాంకులో తనఖాపట్టి లోన్లు తీసుకోవడానికి, ఆడపిల్లలు పసుపుకుంకుమల క్రింద ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. కనుక తక్షణమే పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, పట్టాలు లేనివారికి పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ గెడ్డలు, కాలువలు, వివాదపు స్థలాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వం పట్టాలు ఇవ్వనిరాకరిస్తోందన్నారు. కానీ విశాఖలో భూ కబ్జాదారులకు, రాజకీయ అండదండలున్నవారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పట్టాలు ఇవ్వడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్ కూడా చేయడానికి సహకరించడం దురదృష్టకరమన్నారు. పేదలు, బలహీనవర్గాల ప్రజలకు కూడా ఆటంకాలను తొలగించి ప్రతి ఇంటి యజమానికి శాశ్వత పట్టా మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో అన్ని కాలనీల నుండి ప్రజలను కదిలించి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జోన్ కమిటీ సభ్యులు డి.అప్పలరాజు, వి.నరేంద్ర కుమార్, బి.భారతి, డి.కొండమ్మ, డి.నాగరాజు, పి.శంకరరావు, పి.వెంకటరావు, కె.కుమారి, కాంత, సుజాత, మణి, పుష్ప, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పీ4ని విస్తృత పరిచేలా పటిష్ఠ వ్యవస్థ

### ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా 'స్టేట్ లెవెల్ సొసైటీ'

### కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు 'మార్గదర్శి'లను గుర్తించాలి

### పీ4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



పల్నాడు బ్యూరో అమరావతి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9.పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరోపావర్టీ–పీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ఠ వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

# సర్వతోముఖాభివృద్ధిపై సమీక్ష.





పల్నాటి బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 9.మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధిపై రెవిన్యూ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం సమీక్షించారు. స్థానిక కేసీపీ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేతో ఆర్డీవో మురళీకృష్ణ, తహశీల్దార్ కిరణ్, ఆర్ఐ, మండల సర్వేయర్లు, విఆర్వోలు భేటీ అయ్యారు. నియోజకవర్గ ప్రజల చిరకాల ఆరోగ్య ఆకాంక్షంగా ఉన్న వందల పడకల ప్రభుత్వాసుపత్రి, వాకింగ్ ట్రాక్ తో కూడిన పార్క్, క్రీడా స్టేడియం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఒకే ప్రాంగణంలో అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు ఉండేలా చేపట్టబోయే నూతన నిర్మాణాలకు అవసరమైన ప్రభుత్వ భూమిని సమీకరించాల్సిందిగా అధికారులకు ఎమ్మెల్యే జూలకంటి సూచించారు. మాచర్ల మండల రెవిన్యూ ల్యాండ్ మ్యాప్ ను పరిశీలించి, ప్రభుత్వ సర్వే నెంబర్లును సమీక్షించారు. నూతన నిర్మాణాలకు అవసరమైన భూ కేటాయింపల్లో ఎటువంటి జాప్యం జరగకుండా అనుమతుల ఇవ్వాలని ఆర్డీవో మురళీకృష్ణను ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గం నాలుగు దిక్కుల ఉన్న రెవన్యూ భూములను సర్వే చేసి.., ప్రభుత్వ నూతన భవన నిర్మాణాలకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఏక్కడ చూసినా ఆస్తి తగాదాలే ప్రధాన సమస్యగా మారాయి.

**రెవిన్యూ,పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయి.**

**రాజీ మార్గమే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం.**

**గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి.**

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**"ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె,మాజీ మంత్రి**



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 09:-ఏక్కడ చూసినా ఆస్తి తగాదాలే ప్రధాన సమస్యగా ఉన్నాయని వాటి పరిష్కారానికి రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు.పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కొత్తచెరువు,బుక్కపట్నం మరియు పుట్టపర్తి మండలాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలు పై నేరుగా ప్రజలు ఇచ్చిన అర్జీలు వారు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, భూ సమస్యలకు రాజీమార్గమే శాశ్వత పరిష్కారం అన్నారు. చిన్నచిన్న సమస్యలకు పంతాలకు పోయి పట్టుదలతో కోర్టులకు వెళితే జీవితాంతం న్యాయం కోసం న్యాయస్థానం , పోలీసుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బాగా నష్టపోయే అవకాశం ఉందన్నారు.కే కుటుంబంలో జన్మించిన అన్నదమ్ములు,ఆడబిడ్డలు పంతాలకు పట్టింపులకు పోయి భూ సమస్యలను జీవితమంతా పెద్దదిగా చేసుకొని కోర్టుకు వెళ్లి రక్తసంబంధాలు దూరం చేసుకొనే పరిస్థితులు రాకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా పోలీసుల సహకారంతో రెవిన్యూ యంత్రాంగం న్యాయబద్ధంగా భూ పరిష్కారం చేయాలని కోరారు. గ్రామా లకు ఇంకా సరైన రహదారి సౌకర్యాలు లేని ప్రాంతాలను గుర్తిస్తే రోడ్డు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.ప్రతి పంచాయతీలో స్మశానవాటికలకు ప్రభుత్వ భూములను గుర్తించాలని, అవి లేని చోట ప్రవేట్ భూములను ప్రభుత్వ పరంగా మార్కెట్ ప్రకారం కొనుగోలు చేసి స్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల నిధులను త్రాగునీటికి మాత్రమే ఉపయోగించేలా స్థానిక సర్పంచులకు స్థానిక ఎంపిడిఓ లు ,ఈఓఆర్డి లు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా కొత్త బోర్లు పైపులైన్లు,త్రాగునీటి కి 24 విద్యుత్ సరఫరా సక్రమంగా అమలు చేసేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.నీటి సౌకర్యం లేని గ్రామాలకు ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేసి ప్రజలకు నీటిని అందించాలని కోరారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులు కాలువల్లో కూడికతీత పనులు చేపట్టి భూగర్భ జలాలు పెంపొందించే పనులు చేపట్టాలని జాతీయ గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ అధికారులకు సూచించారు.ప్రతి పంచాయతీలో పంట నీటి కుంటలు నిర్మాణం చేపట్టేలా చూడాలని తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలు ఉంటే గ్రామ సచివాలయంలో అన్ లైన్ చేసుకోవాలని సూచించారు. ఇంటి పట్టాలు లేని పేదలకు ప్రభుత్వం త్వరలో పట్టాలు మంజూరు చేస్తుందని తెలిపారు.భూగర్భ జలాల పెంపుకు ఆయా శాఖ అధికారులు సమన్వయం తో పనిచేయాలని అధికారులకు ఆదేశించారు .రెవిన్యూ సమస్యలపై 67 ఉపాధి హామీపై 12 హౌసింగ్ సమస్యలపై 22 త్రాగునీటిపై 16, భూతగాదాల సమస్యపై 9 ,ఇతర సమస్యలపై 36 అర్జీలు ప్రజల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు పుట్టపర్తి తహశీల్దార్లు నీలకంఠ రెడ్డి ,కళ్యాణ్, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్,పట్టణ సిఐ సునీత ,మండలాల ఎంపీడీవోలు నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు,నటరాజ్,మెడికల్ ఆఫీ సర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు, ఏపీ డి వ్యవసాయ అధికారులు,హార్టికల్చర్ ఆఫీసర్ నవీన్, హౌసింగ్ డిఇ రమణారెడ్డి,డిఆర్డిఏ వెలుగు ఏపీఎం, సీసీలు,మిత్ర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరంపుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ముమ్మినేని శ్రీనివాసులు జన్మదిన వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాసు లకు కేక్ కట్ చేసి తినిపించారు.

# పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం

**రూ. 3 వేల 200 కోట్లతో తాగునీటికి పెద్దపీఠ.**

**మేకలగొంది వద్ద వాటర్ గ్రిడ్ నిర్మాణం**

**ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి భేటి.**



పల్నాటి బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 9.పల్నాడు ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.1200 కోట్లతో పల్నాడు వాటర్ గ్రిడ్ నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. ఈ నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గంలోని విజయపూరిసౌత్ వద్ద ఉన్న మేకల గొంది నుంచి సాగర్ బ్యాక్ వాటర్ ను లిఫ్ట్ ద్వారా తీసుకుని., ఫిల్టర్ చేసిన శుద్ధ జలాలను మాచర్ల నియోజకవర్గంలోని శివారు గ్రామాలతో కలుపుకుని దాదాపు 165 గ్రామాలకు శుద్ధ జలాలను అందించే దిశగా పల్నాడు వాటర్ గ్రిడ్ డిటైల్ ప్రాజెక్ట్ ( డీపీఆర్ ) సిద్ధమయ్యింది. దీనిపై ఇప్పటికే టెండర్లు ప్రక్రియ పూర్తి చేసుకుని.., 45 రోజుల సర్వే అనంతరం పనులు ప్రారంభకానున్నాయి. ఈ నేపథ్యంలో మొదటి ఫేజ్ - 1 రూ.1200 కోట్లు ఖర్చు చేసి..,తాగునీటిని మాచర్ల, గురజాల నియోజకవర్గాలకు అందించనున్నారు. తరువాత ఫేజ్- 2 క్రింద దాదాపు 2 వేల 200 కోట్ల ఖర్చుతో పల్నాడు జిల్లా మొత్తం పల్నాడు వాటర్ గ్రిడ్ ద్వారా అందించనున్నాను. ఫేజ్ -1 లో 10 మండలాలకు సాగర్ జలాలు..!మాచర్ల నియోజకవర్గం పరిధిలోని విజయపురిసౌత్ వద్ద ఉన్న మేకల గొంది నుంచి సాగర్ జలాలను ఓవర్ హెడ్ ట్యాంకులకు ఎత్తిపోసి.., క్లోరినేషన్ ప్రక్రియ పూర్తి చేసిన శుద్ధ జలాలను పైపు లైన్ ద్వారా మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లోని 9 మండలాలకు, పెదకూరపాడులోని బెల్లంకొండతో కలుపుకుని ఫేజ్ -1 కింద 10 మండలాలకు రూ.1200 కోట్లతో పల్నాడు వాటర్ గ్రిడ్ ను నిర్మించనున్నది ఎన్డీఏ ప్రభుత్వం. దీనికి సంబంధించిన టెండర్లను నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనిపై సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ను సంబంధిత సంస్థ సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్ లో దాదాపు మాచర్ల నియోజవర్గంలో వాటర్ పైప్ లైన్స్ అమర్చి.., శివారు గ్రామాలతో కలుపుకుని దాదాపు 165 గ్రామాలకు 150 ఓవర్ హెడ్ ట్యాంక్స్ ను ఈ గ్రిడ్ కింద నిర్మించనున్నారు. దీంతో మాచర్ల నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు పూర్తి స్థాయిలో చెక్ పడనున్నది. ఏడాదిలో ఫేజ్ -1 పనులు పూర్తి..!పల్నాడు వాటర్ గ్రిడ్ ద్వారా శుద్ధ సాగర్ జలాలను నియోజకవర్గంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు, తండాలకు పారించి, స్వచ్ఛమైన శుద్ధ జలాలను కులాయిలు ద్వారా ఇంటింటికీ అందజేయాలన్నదే మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృతనిశ్చయం. ఈ క్రమంలో ఆర్ డబ్లూఎస్ జిల్లా స్థాయి అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్థానిక కేసీపీ గెస్ట్ హౌస్ నందు బుధవారం భేటి అయ్యారు. నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే 33 వాటర్ ఓవర్ హెడ్ ట్యాకులు ద్వారా తాగునీరు అందుతోంది. ఈ క్రమంలో పైపులైన్ పనులు పూర్తి చేసి.., అధనంగా వాటర్ గ్రిడ్ కింద 150 వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకులను ఒప్పందం ప్రకారం ఏడాదిలోపు పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గుత్తేదారు తయారుచేసిన డీపీఆర్ ను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి సమీక్షించారు. డీపీఆర్ లో ఉన్న సందేహాలను అధికారులు నివృతి చేశారు. మరో 45 రోజులు సర్వే అనంతరం పనులు ప్రారంభం అవుతాయని.., అందుకు అనుగుణం పేపర్ వర్క్, ఫీల్డ్ వర్క్ జరుగుతోందని ఎమ్మెల్యే జూలకంటికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి, పల్నాడు జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరు విజయకుమార్, మాచర్ల డీఈ కాశీరెడ్డి, పిడుగురాళ్ల డీఈ ఎస్.వెంకటేశ్వర్లు, మాచర్ల మండల ఏఈ నరేంద్రరెడ్డి, రెంటచింతల ఏఈ వెంకటేశ్,దుర్గి గోపాల్ సింగ్ నాయక్,వెల్దుర్తి ఏఈ బాబు నాయక్, మాచవరం ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల రహిత సమాజం కోసం నిరంతర కృషి

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





చిన్నమండెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9:-
అన్నమయ్య జిల్లాను సమస్యల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమాలు, భూ దోపిడీలతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చాలావరకు సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఏ ఒక్కరు భూ సమస్యలతో బాధపడ కూడదనే ఉద్దేశంతో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందర్భం గా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# భూదందాల ఖరీదు రూ. 200 కోట్లు..! ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 9, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం.పిన్నెల్లి రాక్షస పాలనలో గడిచిన ఐదేళ్లలో రెవిన్యూ శాఖ, బ్యాంక్ అధికారులు కుమ్మకై.. దాదాపు రూ. 200 కోట్లు లూటీ చేశారని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. బుధవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్యే ప్రజాదర్బార్ లో కంద్లకుంట గ్రామంలో పిన్నెల్లి అనచరుడు, వైసీపీ నాయకుడు మంగదొడ్డి రామాంజీ తన పొలాన్ని బ్యాంక్ లో తాకట్టు పెట్టి, రూ.4.50 లక్షలు తనకు తెలియకుండానే లోన్ తీసుకున్నారని వీధుల శ్రీను ఎమ్మెల్యే జూలకంటికి ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి స్పందిస్తూ.. గడిచిన 5 ఏళ్లల్లో వైసీపీ నాయకులు నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని ఫైర్ అయ్యారు. భూదందాలో దాదాపు రూ. 200 కోట్లు రైతులు భూములపై వారికి తెలియకుండానే బ్యాంకుల్లో తాకట్టుపెట్టి రుణాలు తీసుకొని, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని.., త్వరలో బాధితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



# పుట్టపర్తి జడ్జి రాకేష్ తండ్రి జయరావ్ కన్నుమూత

**జయరావ్ భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే,మాజీ మంత్రి**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 09:-పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి లో ఉన్న జడ్జి రాకేష్ కుటుంబాన్ని బుధవారం పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి .మృతి చెందిన జయరావ్ భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ,మాజీ మంత్రి వెంట పుట్టపర్తి మున్సిపల్ టీడీపీ కన్వీనర్ రామాంజినేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ బెస్త చలపతి,గంగన్న,రామారావు, కౌన్సిలర్ లక్ష్మీపతి,సాముకోటి ఆదినారాయణ,అంబులెన్స్ రమేష్,లెక్కల ఎదుభూషణ్, గుట్లపల్లి గంగాద్రి,కూటమి నాయకులు బిజెపి జిల్లా నాయకులు లాయర్ హరికృష్ణ, లాయర్ నిడి మామిడి శ్రీనివాసులు,సలాంఖాన్,గంగాధర్,కూటమినాయకులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## అమరావతికి ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తరలింపు అన్యాయం.! సిఐటియు.

పల్నాడు బ్యూరో అమరావతి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9.

2025 మే 1 నుండి రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేస్తూ, దాని ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 7 న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం అన్యాయమని సిఐటియు అన్నమయ్య జిల్లా జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ విమర్శించారు.తాజాగా, కర్ణాటకలో రెండు గ్రామీణ బ్యాంకులు విలీనం అయ్యాయని, పెద్ద బ్యాంకు అయిన కర్ణాటక గ్రామీణ బ్యాంకు కేంద్రమైన బళ్లారిలో రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. కానీ ఇదే సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు పాటించలేదని ఆయన ప్రశ్నించారు. విస్తృతి, వనరులు, వ్యాపారం, సేవలు, టెక్నాలజీ, విజయాలు - ఇలా అన్ని అంశాల్లో ఏపీ జిపి జాతీయ స్థాయి రికార్డులు సాధించిందని అన్నారు. కానీ, ఏపీ జిపి ఉన్న కడపలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయకుండా అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దారుణమని తెలిపారు.రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం రాష్ట్ర రాజధాని లోనో, రాష్ట్రం నడిబొడ్డునో ఉండాలన్న నిబంధన కూడా ఏదీ లేదన్నారు. అరుణాచల్ ప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, పంజాబ్ లలో, తాజాగా కర్ణాటకలో రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాలు ఆ రాష్ట్రాల రాజధానుల్లో కానీ, నడిబొడ్డున కానీ లేవని ఆయన ఉదహరించారు. 18 సంవత్సరాల ఏపీజీబీ విజయాలు ఈరోజు అడవిగాచిన వెన్నెలగా మారిపోతున్నాయని అన్నారు. రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని తరలించడం సరైనది కాదన్నారు. విభజన చట్టంలోనివి యివ్వడం లేదు ,క్రొత్తవి రాకపోగా వున్నవి తరలించడం , రాయలసీమ పైన, కడపజిల్లాపై వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు ఉద్యమించడం తప్ప మరొక మార్గం లేదని తెలిపారు.

## హత్యా రాజకీయాలు ఇంకెంత కాలం పిన్నెల్లి?

**- ఎమ్మెల్యే జూలకంటి ఫైర్**



పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 9.

మాచర్ల నియోజకవర్గంలో ఇంకెంత కాలం హత్యారాజకీయాలు చేస్తావు పిన్నెల్లి? అంటూ స్థానిక శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఫైర్ అయ్యారు. బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్ల రూరల్ మండలంలోని పశువేముల గ్రామంలో పిల్లనిచ్చిన మామ, అల్లుడు మధ్య జరిగిన వివాదం నేపధ్యంలో జరిగిన హత్యను మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాజకీయం చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఈవీఎం పగటకొట్టిన రౌడీకి వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారు అని ఎద్దేవా చేశారు. దోపిడికి కాదేరి అనర్హం అన్నట్లు వైసీపీ హయంలో దోచుకున్న పిన్నెల్లి ..నేడు శవానంద రాజకీయాల్లో ఆత్మానందం పొందుతున్నారని ఆయన విమర్శించారు. జగన్ రెడ్డి విద్యార్థులకు 4 వేల 200 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలో పెట్టి.., ఫీజు పోరు చేదయం.., రైతులను దగా చేసి.., రైతు పోరు చేయడంలో అంతర్యాయం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. అందుకే ప్రజలు జగన్ రెడ్డి మోసాలను గుర్తించి ప్రజలు .., క్రికెట్ టీంలా 11 మంది ఎమ్మెల్యేలను ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతినెల తొమ్మిదో తారీకు గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల అందించిన శాశ్వతదాత వెలుగూరి శేషారావు ధర్మపత్ని భారతి

**- శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో**

జనసముద్రం న్యూస్ కారంపూడి, ఏప్రిల్ 9.

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి, సముద్రాల ప్రకాష్ ధర్మపత్ని రేణుక, గంధం మెహర్ కుమార్ ధర్మపత్ని మేనక, వెలుగురి అశోక్ కుమార్ ధర్మపత్ని శ్వేత సహకారంతో అన్న ప్రసాద్ భోజనాలు అందించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, ఊటుకూరి వాణి, గుండా మహేశ్వరి, బొగ్గవరపు పార్వతి, చింతల శారద, కందుకూరి దేవి, చిన్ని అనంతలక్ష్మి, కాకుమాను సునీత, కాకుమాను అరుణ, సన్నిధి ఉష, గుండా ఈశ్వరి, ఆతుకూరి భాగ్యలక్ష్మి, కాళంగి పద్మ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎం రమ్య, డాక్టర్ కే లక్ష్మి మౌనిక, సి హెచ్ ఓ కే. మల్లయ్య, హెచ్ వి వెంకటమణి, హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**రాజంపేట మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధులతో 6,చెత్త సేకరణ ఆటోలు**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9:-రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధులు 21, లక్షలతో కొనుగోలు చేసిన 6 చెత్త సేకరణ ఆటోలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సమక్షంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. చెత్త సేకరణకు సంబంధించి గతంలో ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరి దగ్గర ఒక పైసా కూడా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో మున్సిపాలిటీల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఆకేపాటి విక్రమ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు.

# కరోనా సమయంలో నిలిచిపోయిన పలు రైళ్లను పునరుద్ధరించండి





అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ ఏప్రిల్ 9 జన సముద్రం న్యూస్

రైల్వే బోర్డు డిఆఆర్ యూ సిసి 156వ సమావేశం గుంతకల్లు డివిజన్ పరిధిలో రైల్వే జి ఎం చంద్ర శేఖర్ గుప్త ఆధ్వర్యంలో జరిగిన డి ఆర్ యు సీసీ సమావేశం.ఈ సమావేశానికి రైల్వే బోర్డ్ డిఆర్ యూ సీసీ మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి హాజరయ్యి కడప అన్నమయ్య జిల్లాల పరిధిలోని, రాజంపేట నందలూరు రైల్వేకోడూరు, సెట్టింగుంట, ఓబుళ వారి పల్లె, రెడ్డిపల్లె రైళ్ళ హల్టింగ్ సమస్య లను లేవనెత్తడం జరిగింది. సమావేశం లో తల్లెం మాట్లాడుతూఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజంపేట ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి గారు ఢిల్లీ పార్లమెంటు లో లేవనెత్తిన రైళ్ళ , నిలిపివేత వాటి పునః ప్రారంభం గూర్చి అధికారులకి వివరించడం జరిగింది. రాజంపేట లో చేన్నై సూపర్ ఫాస్ట్, హరి ప్రియా, సంపర్క్ క్రాంతి ఎక్ప్రెస్స్ ల నిలిపివేత, రైల్వే కోడూరు, హరిప్రియ, చెన్నై సెంట్రల్ ఎక్ప్రెస్స్, నందలూరు స్టేషన్ రాయలసీమ ఎక్ప్రెస్స్, వేంకటాద్రి ఎక్ప్రెస్స్ నిలిపివేత. రెడ్డి పల్లె స్టేషన్ నందు ఇంటర్ సిటీ, అరక్కోణం నిలిపివేత. ఓబుళవారి పల్లె స్టేషన్ తిరుమల వెంకటద్రి ఎక్ప్రెస్స్ ల నిలిపివేత. పుల్లంపేట నంద్యాల డెమో పాసెంజర్ నిలుపుదల.రామయ్య పాలెం గేట్ ఎల్ 87, వృధా నీరు నిలిపి వెత, నందలూరు స్టేషన్ నందు పలు రైళ్లకు నీరు నింపుకునే సౌకర్యం కల్పించాలని, దేశంలో నే రెండవ అయోధ్య అయిన శ్రీరాముడు కొలువైన ఒంటిమిట్ట నందు అన్ని రైళ్ళ కు నిలుపుదల సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసిన రైల్వే బోర్డు మెంబెర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి.

# తాగు..తాగు.. తాగు..



జనసముద్రం న్యూస్, మదనపల్లి, 09 ఏప్రిల్ 2025: చిన్న పెద్ద, ఉన్న వాడు లేని వాడు అని తేడా లేకుండా ఎలా పాల లేకుండా తాగి తందనాలు ఆడుతున్నారు. రాష్ట్రం లో కొత్త మద్యం పాలసీ వచ్చిందని మందు బాబులు ఎగిరి గంతులు వేశారు అయితే సంవత్సరం గడవకనే సామాన్య ప్రజలు అసహించుకునే లాగా వున్నాయి మందుబాబుల ఆగడాలు. రోజుకూలీ డబ్బు దొరికిందా నేరుగా మద్యం షాపుకి వెళ్లి ఫుల్ గా తాగి తందనాలు ఆడుతున్నారు... అంతటితో ఆగకుండా రోడ్ మీదకురావడం డాన్స్ వేయడం, బస్సు కి అడ్డం పోవడం లాంటి ఆగడాలకు అదుపు లేకుండా పోయింది. ఇంతే కాకుండా సామాన్య ప్రజల ప్రాణాలకు సైతం భద్రత లేకుండా సాగుతుంది. స్థానిక నిమ్మనపల్లి నుంచి మదనపల్లి కు వచ్చే దారిలో మందు బాబు (రోజు కూలీ) ఒకరు బాగా తప్ప తాగి బైక్ నడుపుతూ వస్తూ తనఅంతటా తానే రోడ్ పై పడిపోయాడు. ఈ ప్రమాదంలో మందు బాబు స్వల్ప గాయలతో నడవలేని స్థితి లో రోడ్ పై పడ్డాడు. మందు తాగిన మత్తులో వున్నాడని మదనపల్లి వైపు వెళ్లే వాళ్ళు ఎవ్వరూ అతనిని హాస్పిటల్ కు తీసుకెళ్లేందుకు అంగీకరించలేదు దానితో చేసేది ఏమి లేక సహచర రోజు కూలీ అతడిని గుడ్డతో తన నడుముకు కట్టుకుని బైక్ పై ఘటనా స్తలం నుంచి తీసుకెళ్లడం జరిగింది. మద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తాను అని ఒకరు, సామాన్యులకు తక్కువ ధరకే మంద్యం ఇస్తాను అని ఇంకొకరి పాలనలో ఎలా వున్నామా అని సామాన్యులు ఆలోచింస్తున్నారు. ఏది ఏమైనప్పటికి సమాజం లో ఇలాంటి బాధ్యత లేని మనుషులు లను... దేశం కోసం తల్లి తండ్రుల ను, భార్య, పిల్లలను వదిలి మైనస్ చలిలో డ్యూటీ చేసే ఆర్మీ, BSF జవాన్లు చుస్తే మేము రాత్రింబవాళ్లు దేశం కోసం బోర్డర్ లో కష్టపడుతున్నది ఇలాంటి జనాలకోసమా అని అనుకునే పరిస్థితి వస్తున్నది. సైనికులకు ఎన్నో ప్రదేశాలలో తాగడానికి నీళ్లు కూడా దొరకవు అయినా వాళ్ళు మనకోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని మనకోసం కష్టపడుతున్నారు. ఈ సమాజం ఎప్పుడు బుద్ది తెచ్చుకుంటుందో అని కొంతమంది మాజీ సైనికుల అభిప్రాయపడ్డారు.

# భారతీయ జనతా పార్టీ 46,వ ఆవిర్భావ దినోత్సవం







అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 9 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లారైల్వే కోడూరు నియోజకవర్గంలొ క్రియాశీలక సభ్యుల సమావేశంలో జిల్లా అద్యక్షులు గౌరవ శ్రీ సాయి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రియాశీల సభ్యత్వ ప్రముఖుల సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వక్తలు ముఖ్యంగా మాడు అంశాలను ప్రస్తావించడం జరిగింది అందులో ముఖ్యంగా బిజెపి మూల సిద్ధాంతం ఏకాత్మతా మానవత వాద సిద్ధాంతం గురించి చాలా చక్కగా వివరించారు 1984 లో రెండు పార్లమెంటు స్థానాలు నుంచి ఈ రోజు 240 స్థానాలు ఎదిగిన విధానాన్ని గురించి..ప్రధాన మంత్రి మానసపుత్రిక వికసిత్ భారత్ గురించి , దేశంలోని BJP ప్రభుత్వం లో దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తో ప్రపంచ పటంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలబెడుతున్న విధానం గురించి ఇలా అనేక విషయాలను చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు , పులపత్తూరి రామసుబ్బారెడ్డి , గాదెల శ్రీనివాసులు మరియు సీనియర్ నాయకులు, ఐదు మండలాల అధ్యక్షులు సాయం శ్రీధర్, ముక్కా రూపేష్ రెడ్డి,పుల్లగంటి బాపూజీ, కమలాపురం మనోహర్ రెడ్డి, కోనేటి రెడ్డి కృష్ణ రాయల్, మరియు ప్రధాన కార్యదర్శులు, మరియు క్రియాశీలక సభ్యులు పాల్గొనడం జరిగింది...

# సమస్యలు తీరాలంటే ప్రత్యేక పంచాయతీయే మార్గం

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో కదిలిన జిల్లా యంత్రాంగం**



గోకవరం . జనసముద్రం న్యూస్ ఏప్రిల్ .09కృష్ణునిపాలెం ఆర్ ఆర్ కాలనీ సమస్యల పరిష్కారం అవ్వాలంటే ప్రత్యేక పంచాయితీయే మార్గమని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. కృష్ణునిపాలెం ఆర్ ,ఆర్ కాలనీలలో ఎదుర్కొంటున్న సమస్యలను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం నాడు ఆమె ఆర్ఆర్ కాలనీని సందర్శించారు.నిర్వాసితులతో నేరుగా కలిసి ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. నిర్వాసితుల యొక్క రేషన్ కార్డులు ,ఆధార్ కార్డులు, జాబ్ కార్డులు ఏజెన్సీ పరిధిలో ఉండటంవల్ల ఇక్కడ ఎటువంటి సదుపాయాలు కల్పించడానికి వీలుపడడం లేదని వాటిని గోకవరం మండలంలోకి మార్చుకొని ప్రత్యేక పంచాయతీ కోసం అంగీకారం తెలిపిన యెడల ప్రత్యేక పంచాయతీ గా ఏర్పాటు చేసి ప్రభుత్వపరంగా మీకు కల్పించాల్సిన సౌకర్యాలు అన్నిటిని అందజేస్తామన్నారు. ఈ మేరకు గ్రామస్తులతో కలిసి గ్రామసభ నిర్వహించి అంగీకారం తీసుకోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నిర్వాసితుల సమస్యలను పదేపదే తన దృష్టికి తీసుకురావడంతో ఆర్%డ%ఆర్ కాలనీ సందర్శించినట్టు ఆమె తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం





రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9

రాయచోటి కడప ప్రధాన రహదారిలో బండపల్లి సమీపంలో ఐరిస్ రెస్టారెంట్ వద్ద ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వరుణ్ కుమార్ రెడ్డి అనే యువకుడు అక్కడికక్కడే చనిపోవడం జరిగినది వివరాల్లోకెళ్తే రామాపురం మండలం మండపల్లి గ్రామానికి చెందిన వరుణ్ కుమార్ రెడ్డి తన ద్విచక్ర వాహనంపై రాయచోటి నుంచి బండపల్లికి వస్తుండగా కడప నుంచి రాయచోటికి వస్తున్నటువంటి కారు వరుణ్ కుమార్ రెడ్డిని బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ప్రధాన రహదారి లో వాహనదారుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూశాడు మరణించిన వరుణ్ కుమార్ రెడ్డి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలియజేశాడు వరుణ్ కుమార్ రెడ్డి చనిపోవడంతో బండపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుపుకున్నాయి తల్లిదండ్రులకు మృతుడు ఒక్కగానొక్క కొడుకు కావడంతో ఊరు ఊరంతా కన్నీరు మున్నీరై విలపిస్తోంది



## గోకవరం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం.

గోకవరం. జనసముద్రం న్యూస్ ఏప్రిల్.09 మండల కేంద్రమైన గోకవరం డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ యొక్క సర్వ సభ్య సమావేశం బుధవారం స్థానిక ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆదిత్య హాస్పిటల్ ప్రాంగణం లో, మాజీ జడ్పీటీసీ సభ్యులు బోసుబాబు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం రూరల్ ఔషధ తనిఖీ అధికారిణి పి. కళ్యాణి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఔషధక్రియ విక్రయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఔషధ విక్రయాల్లో షెడ్యూల్ H, H1 మరియు NRx మందులు విక్రయించు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటిని భద్రపరిచే విధానము, వాటికి అవసరమగు పుస్తకాలు నిర్వహించు పద్ధతి, వీటిని అతిక్రమిస్తే వచ్చే నష్టాలు, శిక్షలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి జగదీష్ అధిక సంఖ్యలో కెమిస్టులు సోదరులు హాజరు అయ్యారు.



### శబరిమల కు “రోప్ వే”

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 9బీ

శబరిమల సన్నిదానం రోప్ వే పంబా నుండి సన్నిధానం వరకు శబరిమల రోప్ వే త్వరలోనే రానుంది. గతంలో చెప్పినట్లే ఇది యాత్రికులకు కూడా ఉపయోగపడేలా డిజైన్ చేయనున్నారు. శబరిమల రోప్వే ని రద్దీ సీజన్లలో కూడా రద్దీని నియంత్రించడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు.రాష్ట్ర వన్యప్రాణి బోర్డు త్వరలో శబరిమల పంప-సన్నిధానం రోప్ వే కు అనుమతి ఇవ్వనుంది. ఈ రోప్ వే 2.7 కి.మీ పొడవు ఉంటుంది, దీనికి 40 నుండి 60 మీటర్ల ఎత్తు గల ఐదు స్తంభాలు ఉంటాయని భావిస్తున్నారు. మలికప్పురం పోలీస్ బ్యారక్ల నుండి పంబా కొండపైకి 4.5336 హెక్టార్ల అటవీ భూమి అవసరం అవుతుంది. ఈ రోప్ వే కోసం దాదాపు 80 చెట్లను నరికివేయాల్సి ఉంటుంది. ప్రతి క్యాబిన్ దాదాపు 500 కిలోల బరువును మోయగలదని భావిస్తున్నారు. గతంలో వస్తువులను రవాణా చేయడానికి దీనిని ఆమోదించినప్పటికీ తరువాత హైకోర్టు వృద్ధ యాత్రికులు వికలాంగులను కూడా తీసుకెళ్లడానికి అనుమతి ఇవ్వడంజరిగింది.



## పకృతి తాండవము, రైతు కన్నీరు

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 09, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, బోడిగూడెం గ్రామానికి చెందిన జక్కు సీతామహాలక్ష్మి భర్త దుర్గారావు లకు చెందిన పొగాకు బ్యారన్ పై భారీ వృక్షం పడిపోవడంతో రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు పేర్కొంటున్నారు. బోడిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డియ్య తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలో వాతావరణంలో మార్పు రావడం వలన మంగళవారం సాయంత్రం వచ్చిన గాలి తుఫాన్ కారణంగా పొగాకు బ్యారన్లు పక్కన ఉన్న భారీ వృక్షం ఒక్కసారిగా బ్యారన్ పై పడిపోవడంతో, బ్యారన్ పై కప్పు విరిగిపోయి, ఉడుకుతున్న పొగాకు మొత్తం వర్షానికి తడచి పాడైపోయిందని, సుమారుగా రెండు లక్షల రూపాయల వరకు రైతుకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గడ్డియ్య కోరారు.





## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో శాశ్వతదాత వెలుగూరి శేషారావు ధర్మపత్ని భారతి చేతుల మీదుగా గర్భిణి స్త్రీలకు అన్నప్రసాద భోజనాల పంపిణీ

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 9, కారంపూడి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి, సముద్రాల ప్రకాష్ ధర్మపత్ని రేణుక, గంధం మెహర్ కుమార్ ధర్మపత్ని మేనక, వెలుగూరి అశోక్ కుమార్ ధర్మపత్ని శ్వేత సహకారంతో అన్న ప్రసాద్ భోజనాలు అందించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, ఊటుకూరి వాణి, గుండా మహేశ్వరి, బొగ్గవరపు పార్వతి, చింతల శారద, కందుకూరి దేవి, చిన్ని అనంతలక్ష్మి, పల్లా పద్మ, కాకుమాను సునీత, కాకుమాను అరుణ, సన్నిధి ఉష, గుండా ఈశ్వరి, ఆతుకూరి భాగ్యలక్ష్మి, కాళంగి పద్మ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎం రమ్య, డాక్టర్ కే లక్ష్మి మౌనిక, సి హెచ్ ఓ కే. మల్లయ్య, హెచ్ వి వెంకటమణి, హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.09)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కడెం జంగయ్య కుమారుడు కడెం కిషోర్ - అక్షర వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్,కనకబోయిన రాజ మల్లేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య,మంగ అశోక్,కడెం సాయిలు,జాన మల్లేష్,సోమవారం శంకర్,గాండ్ల బాలరాజ్,కడెం జంగయ్య,దేశం శ్రీకాంత్ గౌడ్,ఆడేపు ఆంజనేయులు,భువనగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఎండి మున్నా,బీబీనగర్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.09)జనసముద్రం న్యూస్ భువనగిరి ఆర్.బి నగర్ 35వ వార్డుకు చెందిన బెలిదే శ్రీకాంత్,బేలిదే గౌతమీలకు సీఎం రిలీఫ్ ఫండ్ 56000/- చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,పిసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి వారి చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగింది.



## గిరిజనులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.09) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రావి పహాడ్ తండాలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని తెల్ల రేషన్ కార్డుదారులు భానోత్ శంకర్ నాయక్ స్వగృహంలో భోజనం చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి శ్రీమంతుడు తిన్న బియ్యాన్ని ప్రతి పేదవాడు తినాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని,దేశంలోనే ఎక్కడలేని పథకంఇది అని,నిన్న భువనగిరిలో ఈరోజు బీబీనగర్ మండలంలో సన్న బియ్యం అన్నం తినడం చాలా సంతోషాన్నిచ్చిందని,సన్న బియ్యం లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగనవాడి భవనం ప్రారంభం

### అన్నెం. మహేష్ ఆధ్వర్యంలో







ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 09 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా ముక్కావారి పల్లె గ్రామపంచాయతీ చెలిమ్ పేట బలిజ పల్లె గ్రామములో ఎన్నో సంవత్సరాలగా అంగనవాడి భవనముకు నోచుకోక అంగనవాడి భవనం లేక చిన్నారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని యువ కాంట్రాక్టర్ అన్నెం .మహేష్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ %ఉ% కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్క రూపానంద రెడ్డి గారి శ్రీమతి ధర్మపత్ని ముక్కా వరలక్ష్మి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణం స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి నూతన భవన నిర్మాణమునకు ఆదేశాలు జారీ చేయించి అతి తక్కువ రోజులలోని అంగన్వాడీ నూతన భవనం నిర్మాణం పూర్తి అవ్వడం 09-04-225 అంగనవాడి కేంద్రం భవనం ప్రారంభం కావడం ఈ గ్రామం చేసుకున్న పుణ్యం అంటూ ప్రారంభమునకు ముఖ్య అతిథులుగా వచ్చిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి గారి తనయులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, రైల్వే కోడూరు నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ముక్కా వారి పల్లె సర్పంచ్ ఎర్రబాపు. రవిశంకర్ రెడ్డి, ఎర్ర బాపు. శంకర్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లాయపల్లి గ్రామపంచాయతీ వాస్తవ్యులు సిరిగిరి. సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. చిన్నారుల భవితపై దృష్టి సారిస్తున్న కూటమి ప్రభుత్వంరైల్వే కోడూరు నియోజకవర్గంలో చిన్నపిల్లల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని, సమర్థవంతమైన విద్యా మరియు పోషకాహార సేవలందించాలనే లక్ష్యంతో ఓబులువారిపల్లి మండలం ముక్కావారిపల్లి పంచాయతీ, చెలిమ్ పేట బలిజపల్లి గ్రామంలో నూతన అంగన్వాడీ స్కూల్‌ను ప్రారంభించారు. "చిన్నారుల బాల్యం పటిష్టంగా ఉండాలి అంటే బాలల ఎదుగుదలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరాలి. ఈ దిశగా కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా విద్య, ఆరోగ్యం, పోషణ వంటి అంశాలను సమగ్రంగా అందిస్తున్నాం," అన్నారు."రైల్వే కోడూరు అభివృద్ధిలో భాగంగా ప్రతి గ్రామానికీ నాణ్యమైన అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. చిన్నారుల భవిష్యత్తు మాకు ముఖ్యం," అన్నారు. ఈ అంగన్వాడీ కేంద్రం ద్వారా 0-6 ఏళ్ల పిల్లలకు ఆహారం, ఆరోగ్య పరిశీలనలు, ప్రాథమిక విద్యాబోధన వంటి సేవలు అందించబడతాయి. తల్లులకు కూడ రుగ్మతల నిర్ధారణ, పోషణ మరియు శిశుసంరక్షణపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమం రైల్వే కోడూరు అభివృద్ధికి మరో మైలు రాయి కావడంతో పాటు, భవిష్యత్ తరంకు పటిష్టమైన పునాది వేయడంలో ముఖ్యపాత్ర పోషించనుంది.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం

**భారత దేశ ప్రజలకు భారత రాజ్యాంగమే రక్ష**

**-టిపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.09)జనసముద్రం న్యూస్ మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధి కేశవరంలో ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై ఇంటింటికి వెళ్లి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమము గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గొన్న మహేందర్ రెడ్డి,మూడు చింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్,గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా రామ రావు,మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బండి జగన్నాథం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉప సర్పంచ్లు,మాజీ వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చి,నవ భారతాన్ని నిర్మించి,దేశాన్నిఅన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశాభివృద్ధి కీలక పాత్ర పోశించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని,ఈ రోజు కేంద్రలో అధికారంలో ఉన్న బీజేపీ కాంగ్రెస్ పార్టీ ఐడియాలనిజీని,చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్న దని ఆనాడు భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవ హర్ లాల్ ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రి ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల సంక్షేమం కొరకు,బడుగు బలహీన వర్గాల ఔన్నతి కొరకు దేశం ప్రజలంత సమానమేనని భావించి,భారత రాజ్యాంగాన్ని రచించారని,కానీ నేడు బీజేపీ ఆర్ఎస్ఎస్,పవిత్ర మైన భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తూ అవహేళన చేస్తున్నదని,మనుధర్మ శాస్త్రం,సనాతన ధర్మం పేరుతో బీజేపీ కులమతాల మధ్య,ప్రజల మధ్య,ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి దేశంలో కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తూన్నదని అలాంటి వాటి నుండి దేశ ప్రజల కొరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నదని బీజేపీ ఆర్ఎస్ఎస్ వాటి భావజాలం నుండి ఈ దేశాన్ని, ప్రజల అభివృద్ధి కోరకు భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని దానికి దేశంలో ఉన్న ప్రజలను సంఘటిత పరిచి, వారికి చైతన్య పరచడానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అంతిమంగా ఈ దేశ ప్రజలకు భారత రాజ్యాంగమే రక్ష అని అన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**ఘట్ కేసర్ లో సీపీఎం నిరసన**

**-సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సబిత**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.09)**



జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం ఘట్కేసర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆటోకు తాళ్ళు పట్టి లాగుతూ సీపీఎం కార్యకర్తలు ఘట్కేసర్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పేదల నడివిరిచే చర్య అన్నారు. కేంద్రప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరలపై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే, ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని,ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు . పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని మహిళల యొక్క ఆర్థిక ప్రయోజనాల గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళలు మళ్లీ కట్టెల పొయ్యి పెట్టుకొని వంట చేసుకుని పరిస్థితి కల్పిస్తున్నదని ఆమె అన్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.980 గా ఉందని రోజుకు సుమారు 1038 సిలిండర్ లను గృహ వినియోగదారులు వినియోగిస్తున్నారని దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనపు భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మండల ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కడమంచి యాదగిరి,నాయకురాలు బి.సునీత,శ్రీ శ్రీ గట్టు మైసమ్మ ట్రాన్స్ పోర్ట్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు చెరుకు శ్రీకాంత్ గౌడ్,కోశాధికారి బూడిద స్వామి,కమిటీ సభ్యులు నర్రా శేఖర్,నడికుడి బాల్రాజ్,ఎండి నయన్ పాషా,చింతపల్లి వెంకటేశం,గుంజి వెంకయ్య,గంగాధర్ రాజు,మధుగాని దశరథ పాల్గొన్నారు.

# కోతులనడుమ గ్రామంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం

**ఈ కార్యక్రం లో ముఖ్యఅతిథిగా ఎనిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు**

**బిజెపి పార్టీ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్**

**బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్**



జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 9:ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం జరగగా ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్ మాట్లాడుతూబీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు..బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ,ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను మన రాజ్యాంగాన్ని అవమానించే బిజెపి, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. దాడులను క్షేత్రస్థాయి నుంచి తిప్పి కొట్టాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్ను గౌరవించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎనిమినేటి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సంతాజి ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఎల్తూరి రత్నాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి మొగిలి పల్లెబోయిన రాజ్ ఎర్రోళ్ల సురేష్ బోయినపల్లి బాపూరావు ఎర్రళ్ల చిరంజీవి మంద మల్లికార్జున్ రాజేష్ ఎర్రోళ్ల యూత్ నాయకులు పల్లె రాకేష్ గౌడ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం10,ఏప్రిల్,2025

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 10
124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని రాంకీ జోనల్ ఇంచార్జ్ రవి నాయక్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ వేసవిలో డంపింగ్ యార్డ్ కార్మికుల మరియు సామాన్య ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఎండలకు ఇబ్బంది పడకుండా తమ యొక్క దాహాన్ని తీర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అందరికి సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, వాలి నాగేశ్వరరావు, శివ కృష్ణ, ఎస్.ఆర్.పి గోపాల్ నాయల్,



డంపింగ్ ప్రెసిడెంట్ డి.కృష్ణ, ఎం.అంజి, ఏ. జయన్న, జి.ఎస్ మల్లికార్జున, టి.రవీందర్, ఎం.నాగరాజు, ఎం.రంగస్వామి, ఎం.మహేష్, ఎం.నారాయణ, శివ, శ్రీను, జి.ఎచ్.ఎం.సి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ జిల్లా నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం బేరువాడ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య- సులోచన దంపతుల కుమారుడు రాజ్ గణేష్ వివాహం పెళ్లి కుమార్తె స్వాతి తో గూడూరు మండలం నెక్కొండ రోడ్ లోని మహేశ్వర గార్డెన్స్ లో వివాహం జరగగా ఈ కళ్యాణ మహోత్సవ వేడుకకు కేసముద్రం మండల నాయకులు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెన్నారెడ్డి మహేందర్ రెడ్డి,ధన్నసరి పిఏసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంజీ గోండ్ జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి
## : ఆదివాసీ ఉద్యమ కారుడు మర్సుకోల రాంజీ

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9
గొండ్ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని మరసుకోల పరివార సభ్యుడు జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం రాంజీ గొండ్ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమం సమయంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలి
## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి






మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఏప్రిల్.9
మహబూబాబాద్, జిల్లా జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ( ఎం ఎల్ హెచ్ పి ఎస్) తో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్( ఏఏఎం ) సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు 12 వారంలో చేయాలని, గర్భిణీ స్త్రీలను మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పంపించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అన్ని కూడా సర్వీస్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయుష్మాన్ ఆరోగ్యం మంది సెంటర్ లో జరిగే సేవలు అన్ని ముందంజలో ఉంచాలని, పుట్టిన దగ్గరి నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా టీకాలు అందరికీ పడేలా చూడాలని, 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేయించుకోనేలాగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరికి ఆ బా కార్డ్ అకౌంట్ క్రియేట్ చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా యెన్ ఎస్ యూ ఐ 54వ ఆవిర్భవ వేడుకలు
## నిర్వహించిన ఎర్రోళ్ల వంశీ హన్మకొండ జిల్లా నాయకులు

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 9:
ఎన్ ఎస్ యు ఐ 54వ ఆవిర్భవ దినోత్సవాన్ని హన్మకొండ జిల్లా యెన్ ఎస్ యూ ఐ నాయకులు ఎర్రోళ్ల వంశీ హనుమకొండ హెడ్ కోటర్స్ లోని కాకతీయ యూనివర్సిటీ యందు ఎన్ ఎస్ యు ఐ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం యూనివర్సిటీ విద్యార్థులకు ఎర్రోళ్ల వంశీ మరియు వారి బృందం స్వీట్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎర్రోళ్ల వంశీ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ 55వ ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది ఈ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువత సమాజం లో మార్పు తీసుకురావాలని అన్నారు అలాగే విద్యారంగంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరినికి ఎల్లప్పుడూ ముందుంటుందని, నిరుద్యోగ సమస్యలు ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం చేస్తామని ఎర్రోళ్ల వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ ఎస్ యు ఐ స్టేట్ సెక్రటరీ వేణు చారి మరియు కాకతీయ




యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అశోక్ ,ఆలోజి జె ఏ సి , హనుమకొండ జిల్లా ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు ప్రశాంత్ యాదవ్ మరియు వివిధ మండల నాయకులు ఎన్ ఎస్ యు ఐ ముఖ్య నాయకులు యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడ-కచవని సింగారం రోడ్డుపై అభివృద్ధి పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి
## - కాంట్రాక్టర్లకు సూచనలు చేసిన మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.09)జనసముద్రం న్యూస్
పీర్జాదిగూడ నుండి కచవని సింగారం వరకు నిర్మాణంలో ఉన్న ప్రధాన రహదారిపై జరుగుతున్న అభివృద్ధి పనులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్వయంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశమై,ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పనులను వేగంగా,నాణ్యతతో పూర్తి చేయాలని సూచనలు చేశారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తవడమే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే




మార్గమని రవి పేర్కొన్నారు.అంతేకాక,పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలనీ,పనుల




తీరుపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలనీ సూచించారు.

## వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



**- సమాజంలో నిస్సహాయులకు అండగా ఏడాది పొడవున వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు**
**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.09)జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపల్ అవుషాపూర్ గ్రామంలో వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అవుషాపూర్ బస్ స్టాప్ వద్ద చలివేంద్రన్ని ప్రారంభించిన బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి




ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిస్సహాయులకు అండగా ఏడాది పొడవునా వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో యువత వృద్ధులు మొదలుకొని నిరుపేదల వరకు వారి అవసరాలను తీరుస్తూ నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ వారి జీవితాల్లో తోడుగా ఉండడం మా అదృష్టంగా భావిస్తాం.ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,వేసవి కాలంలో మనిషి



శరీరంలోని నీరు తొందరగా హరించుకుపోవడం వల్ల వారు అలసటకు గురవడం,శరీరంలోని నీటి సాంద్రత తగ్గడం వల్ల ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది.అందుకు పరిష్కారంగా నీటిని ఎక్కువ మోతాదులో తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో అవుషాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి,నాయకులు లక్ష్మారెడ్డి,వెంకట్రెడ్డి,రాజశేఖర్,పెద్దోళ్లసాయిలు,చిల కమర్రి మహేష్,లక్ష్మణ్ యాదవ్,కంచర్లవెంకట్ రెడ్డి, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రయ భవనం ప్రారంభోత్సవం
## -ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.09)జనసముద్రం న్యూస్
బీబీనగర్మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రయ భవనమునుముఖ్యఅతిథులుగాహాజరై ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ జెడ్పిటిసి బీబీనగర్ మండల గోలి ప్రణీత పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,గడ్డం బాల్ రెడ్డి,బీబీనగర్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,ముఖ్యఅతిథులు నూలి శేషగిరిరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నూరి విజయ మనోహర్ రావు,తెలంగాణ వయోవృద్ధుల



అధ్యక్షులు పీ.నరసింహారావు,జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్,బీబీనగర్ అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్,ప్రధాన కార్యదర్శి బుర్ర లింగారెడ్డి,ఉపాధ్యక్షులుఎర్రమనోహర్,సన్నీబోయిన ప్రసాద్,సహాయకార్యదర్శులుయాసలింగారెడ్డి,ఎర్రోళ్ల కృష్ణ,కార్యనిర్వాహక కార్యదర్శి సురకంటి లక్ష్మారెడ్డి, బోయపల్లి నరసింహారెడ్డి,గొలనుకొండ ధర్మయ్య, సోమ మల్లారెడ్డి,కార్యవర్గ సభ్యులు పాముకుంట్ల



జీవనజ్యోతి చిలకారావు,రోడ్డ యమున నరసింహ, ఓవల్ దాస్ శివయ్య,రాగిరు మల్లేష్ గౌడ్,సామల ప్రభాకర్,ముఖ్య సలహాదారులు నూరేళ్లపల్లి ఆంజనేయులుశర్మ,పంజాలపెద్ద రామాంజనేయులు గౌడ్,తూపెల్లి సత్తిరెడ్డి,బీబీనగర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండలనాయకులు,యువజనకాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ద్వారా లభిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి ప్రచారం చేయాలి.
## బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పిలుపు.



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం
భద్రాచలం పట్టణంలో జరిగిన బీజేపీ - క్రియాశీలక సభ్యుల సమ్మేళన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు,
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు హామీలను అమలు పరచకుండా, ప్రజలకునష్టంకలిగించేవిధంగాపాలనకొనసాగిస్తోం దని విమర్శించారు.



ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెచ్చరిల్లు తున్నాయని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.
ఇక కేంద్రంలో శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని శ్రీ బైరెడ్డి ప్రధాని మోడీని ప్రశంసించారు.
స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్, జన ధన్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలు దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాయని తెలిపారు.
ఈ సందర్భంగా, ప్రతి గ్రామంలో,వార్డులో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని, ప్రజలకు ఈ పథకాల లబ్ధిని వివరించాలని, అలాగే ఏప్రిల్ 14 డా. బి ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు, వెంకన్న, పిసికేశవ్, సోషల్ మీడియా డివిజన్ కన్వీనర్ సత్యనారాయణ, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, అల్లాడి వెంకటేశ్వర రావు, అల్లాడి వెంకట సుబ్బారావు, మహిళా మోర్చా నాయకురాలు కోటేశ్వరి, సమీర, శ్రీహరి, ఉపేంద్ర, పానిపూరీ శ్రీనివాస్, టైలర్ శ్రీనివాస్, బీజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, టౌన్ ప్రెసిడెంట్ సాయి లక్ష్మణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పొనకల్ ఊర చెరువులో వలస పక్షుల అందాలు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 09
ఖానాపూర్ నియోజకవర్గం లోని కవ్వాల్ పులుల రక్షిత ప్రాంతంలో ప్రధాన పట్టణమైన పొనకల్ ఊర చెరువులో బుధవారం రోజున వలస పక్షులు వచ్చాయి వాటిని చూస్తూ జంతువు ప్రేమికులు ఎంతో ఆనంద పరవశితులు అయ్యారు. వేసవికాలం అవడంతో చెరువులు కుంటలు వాగులు నదులలో నీటి ప్రవాహం కరువు గా ఉండడంతో నీరు ఉన్న ప్రదేశాలలో వలస పక్షులు వస్తు ఉండడం తో వాటిని చూస్తూ పక్షు ప్రేమికులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై - అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఏప్రిల్.09

మహబూబాబాద్, జిల్లా మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావుఅధ్యక్షతనఅవగాహనకార్యక్రమంనిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల కు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షలు



రూపాయల నికర ఆదాయం పొందుతున్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపినారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళు మార్కెటింగ్ వరకు రైతు లు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలిపినారు. రైతులు బోర్లు, బావులు క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా,పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషద పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని పొందాలని తెలిపినారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం మరియు మహబూబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య & పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి
## -బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యశిల్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.09)
జనసముద్రం న్యూస్ భువనగిరి:–

నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బిజెపి ప్రభుత్వం పెనుబారాలు మోపుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేదల వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల్ని రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు.

ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం,అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు.వెంటనే పెంచిన గ్యాస్,పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# ప్రాథమిక హక్కులు రాజ్యాంగం కల్పించిన ఒక వరం
## వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి

వనపర్తి జిల్లా ఏప్రిల్ 09 జనసముద్రం:

ప్రాథమిక హక్కులు రాజ్యాంగం కల్పించిన ఒక వరం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు బుధవారం వనపర్తి పట్టణంలోని బాలుర షెడ్యూల్ క్యాస్ట్ షెడ్యూల్ ట్రైబ్ వసతి గృహాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత వారి జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు.




ఆ అలవాటు నుండి ఎలా బయటపడాలో సూచించే తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థచే రూపొందించబడిన లఘు చిత్రాలను విద్యార్థులకు చూపించారు. చట్టాలను వివరించడంలో భాగంగా వినియోగదారుల చట్టం బాల్యవివాహాల చట్టం మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు ఉచిత



న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఏం రఘు వసతి గృహం సిబ్బంది సత్యనారాయణ, శివశంకర్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది
## పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 6 నుండి 12వరకు నిర్వహించబోయే అభయాన్ కార్యక్రమంలో భాగంగా మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి వచ్చినటువంటి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైపాల్యాలను ఎండగడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది 1984 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రెండు సీట్ల నుండి 2024 లో 300 సీట్ల వరకు ఏ విధంగా ఎదిగింది ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎలా అవతరించింది అనే దానిపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి సింగిరెడ్డి




భూమిరెడ్డి గంటల రమణారెడ్డి మొగిలి సారయ్య సుదర్శన్ రెడ్డి కిట్టు గౌడు నరసింహారెడ్డి, సంపత్, ఎడ్ల సురేష్, పాలోజి వెంకటరమణ విలాసాగరం అంజయ్య బద్దనపల్లి రాజేందర్, పెద్ది వీరేశం, చందు, కనకం శ్రీనివాస్, జక్కుల శంకర్, కొమ్ము రమేష్, విటల్, జక్కుల అంజయ్య, కుక్కల అంజయ్య, చాతర్ల శ్రీనివాస్, సాదుల రమేష్, దయ్యాల శేఖర్, యముండ్ల రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగంగా పూర్తిచేయాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ఏప్రిల్ 09 జనసముద్రం:

వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో రహదారుల విస్తరణ పెండింగ్ పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి పెబ్బేరు రోడ్డు వైపు రహదారి, పానగల్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, సహా మిగతా పెండింగ్ రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై అధికారులతో



చర్చించారు. సంబంధిత మార్గాల్లో ఉన్న ఇళ్లకు మార్కింగ్ ఇవ్వకపోతే వారంలోపు ఇవ్వాలని సూచించారు. ఆయా ఇళ్లకు సంబంధించి ఇదివరకే పరిహారం ఇచ్చి ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనులు ముందుకు



తీసుకువెళ్లాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు దేశా నాయక్, సీతారామస్వామి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ఎస్.పి.ని కలిసిన బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు



వనపర్తి ఏప్రిల్ 09 జనసముద్రం:

వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ గారిని బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ గారు మర్యాద పూర్వకంగా కలిసి బీసీ ఉద్యమ సమస్యలు పరిష్కారం గురించి చర్చించడం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో కల్పించాలని ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేస్తున్నామని అదేవిధంగా ప్రైవేటు విద్యాలయాల్లో విద్యార్థులపై మానసికంగా అణచివేస్తుండడం వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయి కాబట్టి వీటిపట్ల విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని కలిగించే విధంగా విద్యార్థులకు శిక్షణను ఇచ్చే విషయమై చర్చించడం జరిగింది. యువకులు మాదకద్రవ్యాలు గుట్కాల బారినపడి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూ ప్రాణాలు కోల్పోతున్నారని సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని కాబట్టి జూన్ మాసంలో యువకులకు సామాజిక చైతన్యం కార్యక్రమం చేస్తూ యువజన వికాసం - భవిష్యత్తు గురించి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని కాబట్టి జిల్లా ఎస్పీ గిరిధర్ ని నేరాలను తగ్గించడం సామాజిక శాంతి నెలకొల్పడం అంశం పై శిక్షణ తరగతులకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి సి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ, బి సి ఎఫ్ మైనారిటీ విభాగం ఆర్ ఎం ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఖదీర్ పాష, బి సి ఎఫ్ కొత్తకోట మండల అధ్యక్షులు దారమోని గంగాధర్ ముదిరాజ్, బి సి ఎఫ్ మైనారిటీ విభాగం ఆర్ ఎం ఎఫ్ కొత్తకోట మండల అధ్యక్షులు షేక్ మైనోద్దీన్ , బి.సి ఎఫ్. యువజన విభాగం బీసీయుఎఫ్ కొత్తకోట పట్టణ అధ్యక్షులు షేక్ ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు

# రేవెల్లి గ్రామంలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" పాదయాత్ర




చొప్పదండి(జనసముద్రం న్యూస్):

మండలంలోని రేవెల్లి గ్రామంలో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్ " పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పుడు రాజ్యంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నరన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో జాగ్రత్తలు తప్పనిసరి : ప్రభుత్వ వైద్యాధికారిణి దుర్గ భవాని.



జనసముద్రం న్యూస్, పినపాక, ఏప్రిల్ 9.

ఏప్రిల్, మే నెలల్లో ఎండలు విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున మండల ప్రజలందరూ వేసవి కాలపు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ దుర్గాభవాని తెలిపారు.ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ఉదయం - సాయంత్రం వేళల్లో ప్రయాణాలు చేసుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, కొబ్బరి నీళ్లు, ఓ ఆర్ ఎస్ ద్రావణాలు, మజ్జిగ నీళ్లు పండ్ల రసాలు సేవించాలని, నల్లటి వస్తువులు శరీరంపై ధరించకుండా చూసుకోవాలని, ఎర్రటి ఎండలో వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున నీటి శాతం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకోగలిగితే ఆరోగ్యానికి చాలా శ్రేయస్కరం అని అన్నారు. పిల్లలు, వృద్ధులలో వేడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది కావున వీరికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే మంచిది అని తెలిపారు. విపరీతంగా చెమటలు పట్టడం, వాంతులతో పాటు ఇతర లక్షణాలు కనిపిస్తే, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువస్తే సరైన వైద్యాన్ని అందించి వడదెబ్బ తీవ్రతను తగ్గించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోవచ్చని ఆరోగ్య కేంద్రంలో అన్ని రకముల మందులు, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి
## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ఏప్రిల్ 09 జనసముద్రం:

వనపర్తి జిల్లాలోని ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాండు నాయక్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# నూతన వధూవరులకు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆశీర్వాదం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 9

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మునిసిపాలిటీ ఎస్టి కాలనీ సబ్స్టేషన్ తండాకి చెందిన వాంకుడోత్ దివ్య-సుక్య దంపతుల కుమార్తె కావ్య వివాహం పెళ్లి కుమారుడు అశోక్ తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో రవీందర్,వీర్య,రాజా లాల్ సింగ్,రమేష్ నాయక్,రవి,సురేష్, కొండేటి కళాధర్,సురేష్ గౌడ్,సహస్ర రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక పక్క ఉక్క పోత - మరో పక్క కరెంటు కోత.

జనసముద్రం న్యూస్, పినపాక, ఏప్రిల్ 9.

ఒక వైపు విపరీతమైన ఎండలు, మరో వైపు గత రెండు రోజులగా వాతావరణంలోని మార్పులతో సాయంత్రం ఐతే విద్యుత్ కష్టాలతో పినపాక మండల వ్యాప్తంగా ప్రజలు జంకుతున్నారు. చిన్న గాలి దుమారం వస్తే కరెంట్ కష్టాలు ప్రజలను వెంటాడుతున్నాయి. 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ఏడూళ్ళ బయ్యారం కేంద్రంగా ఉన్నప్పటికీ ప్రజల కరెంటు కష్టాలు తీర్చడంలో విఫలమవుతుంది. సంబంధిత అధికారులు ప్రత్యేక ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో చినుకు పడితే పినపాక మండల పరిధిలోని ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ప్రజలు కరెంటు బిల్లు కట్టకపోతే ముక్కు పిండి వసూలు చేసే అధికారులు ప్రజల కరెంటు కష్టాలను తీర్చడంలో విఫలమవుతున్నారని వాదన వినబడుతుంది. పినపాక ఏజెన్సీ ప్రాంతం కావడంతో దోమలు విపరీతంగా ప్రభలుతున్నాయి. చిన్న గాలి వస్తే సరే 8 నుండి 9 గంటలు విద్యుత్ నిలుపుదల చేయడంతో ఒకవైపు ఉక్కపోత మరోవైపు దోమలు చంపేస్తుంటే, చిన్నపిల్లల్ని వేసుకొని ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. కరెంటు సమస్యపై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించగలరని పినపాక మండల వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు.

# వృద్ధుల పూరి గుడిసె నేలమట్టం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9

: కేసముద్రం మండలంలోని పూసంపల్లి సమీప పెద్దమోరి తండాలో రాత్రి వీచిన పెనుగాలులు తీవ్ర విషాదాన్ని నింపాయి. కంటికి రెప్పలా కాపాడుకున్న ఒక పూరి గుడిసె ఒక్క క్షణంలో నేలమట్టమైంది.

"తల్లిలేని పిల్ల దిక్కులేని వాడవుతాడు, ఇల్లులేని మనిషి ఎక్కడివాడవుతాడు?" అన్న చందంగా తేజావత్ రాములు సేవూరి అనే ఆ వృద్ధ దంపతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ ప్రమాదంలో ఆ ఇంట్లో నివసిస్తున్న వృద్ధ దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరి కాలు విరిగిపోవడంతో వారి దుస్థితి "అయ్యో రామా!" అనేలా తయారైంది. కూలిన ఇల్లే వారికి సర్వస్వం కాగా, గాయాలపాలైన శరీరం వారిని మరింత కుంగదీస్తోంది. తమ సొంత గూడు కూలిపోవడంతో ఆ వృద్ధులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నార.

ఇది మానవత్వం చూపాల్సిన సమయం. దాతలు మరియు చుట్టుపక్కల ప్రజలు ముందుకు వచ్చి వారికి



పునరావాసం కల్పించి, చేయూతనివ్వాలని వేడుకుందాం.

# వేసవిలో ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక్క మారేడు దళం తింటే చాలు.. శరీరంలో జరిగే అద్భుతాలు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9
మారేడు ఆకులు వీటినే బిల్వ పత్రం కూడా అంటారు. ఆ పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైనది ఈ బిల్వపత్రం..చెంబునీళ్లు, ఒక్క మారేడు దళం సమర్పించినా చాలు. ఆ పరమశివుడు ప్రసన్నం అవుతాడని భక్తుల విశ్వాసం. అయితే బిల్వదళం కేవలం పూజకు మాత్రమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలామంచిదని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేసవికాలంలో ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక్క మారేడు దళం తింటే బోలెడు ఆరోగ్యప్రయోజనాలు పొందుతారని అంటున్నారు. అసలు బిల్వదళంలో ఉండే పోషకాలేంటి? దీన్ని వేసవిలో రోజూ ఉదయమే తీసుకుంటే కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు ఆకులు నమలడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకులను కషాయం రూపంలో తీసుకున్న కూడా అద్భుత ఫలితాలినిస్తుందని చెబుతున్నారు. మారేడు ఆకులో కాల్షియం, ఫైబర్ వంటి పోషకాలు, విటమిన్లు %ూ, జ, దీ1, దీ%6 పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఈ మారేడు ఆకు మనలో ఇమ్యూనిటీని పెంచుతుంది. మారేడు ఆకులను తింటే దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు. బిల్వ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మారేడు ఆకులను తింటే బీపీ తగ్గుతుంది. గుండె సమస్యలు రావు. మారేడు ఆకులను నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఈ ఆకుల్లో లభించే సమ్మేళనాలు షుగర్‌ను అదుపు చేస్తాయి. మారేడు ఆకులను నమలడం వల్ల కాలేయం ఆరోగ్యంగా మారుతుంది. కాలేయంలోని టాక్సిన్లను తొలగించడంలో ఇది సహాయపడుతుంది. ఉదయాన్నే మారేడు ఆకులను నమలడం వల్ల చర్మం ఆరోగ్యంగా మారుతుంది. ఇందులోని యాంటీ ఫంగల్ గుణాలు చర్మ సమస్యలను దూరం చేస్తాయి. శ్వాస వ్యవస్థ ఆరోగ్యంగా మారుతుంది. శ్వాసకోస సమస్యలు తగ్గుతాయి. ఆస్తమా కంట్రోల్ అవుతుంది. మారేడు ఆకుల్లో ఉండే ఎంజైమ్స్ జీర్ణ సమస్యలను దూరం చేస్తాయి. ఈ ఆకులను నమలడం వల్ల మలబద్ధకం, అజీర్తి నుంచి దూరంగా ఉండొచ్చు. మారేడు ఆకులను ఉదయాన్నే తినడం వల్ల శరీరంలోని మలినాలు అన్నీ బయటకు పోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. బాడీ డీటాక్స్ అవుతుంది. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే ఇచ్చినది. దీనిని ధృవీకరించడం లేదు. ఆరోగ్య సమస్యల నివారణకు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# డిఆర్డిఎ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అక్రమాలపై విచారణ జరపాలి,జిల్లా కలెక్టరుకు రాచాల ఫిర్యాదు



వనపర్తి జిల్లా ఏప్రిల్ 09 జనసముద్రం:
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా ప్రాజెక్టు మేనేజరుగా పనిచేస్తున్న భాష్యా నాయక్ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల మాట్లాడుతూ వనపర్తి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజరుగా కొన్నేళ్ల క్రితం నుంచి పని చేస్తున్న భాష్యానాయక్ పై మహిళా సంఘాలు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఒక్కో కొనుగోలు కేంద్రం నుంచి రూ.5,000 చొప్పున, సంవత్సరానికి రూ.10 లక్షలు వసూలు చేస్తున్నట్లు అనేక ఫిర్యాదులు అందాయన్నారు. ఆ డబ్బును నగదు రూపంలో మరియు ఫోన్ పే ద్వారా ప్రభుత్వం ఇచ్చిన ఫోన్ నంబరుకు ఫోన్ పే చేయించుకున్నాడని, దీంతోపాటు మహిళా సంఘాల్లో పనిచేస్తున్న బుక్ కీపర్లు, సీసీలు కూడా బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. కావున డీపీఎం భాష్యా నాయక్ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి అతని ఫోన్ పే నంబరుకు లింకు ఉన్న అకౌంటులో వీవోఏల నంబర్ల నుండి వచ్చిన డబ్బులపై సీసీ, బుక్ కీపర్ల ద్వారా వచ్చిన డబ్బులపై కూడా విచారణ జరిపి అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాచాల కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, గడ్డం శేఖర్, రామన్ గౌడ్, రాందాస్ నాయక్, రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరల పెంపుపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



జనసముద్రం న్యూస్, బూర్గంపాడు, ఏప్రిల్ 9.
దేశవ్యాప్తంగా పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే ఉపశమరించుకోవాలని బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది.
వంటగ్యాస్ 50 రూపాయలు
పెంచిన ధరలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బూర్గంపాడు మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమని,దీనివల్ల ఉజ్వల పథకంలబ్ధిదారులు సాధారణ వినియోగదారుల తోపాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను ఉపశమరించుకోవాలని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, అబిదా, రాయల వెంకటేశ్వర్లు, సూర్య,సతీష్, శ్రీను, వెంకట్ ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్)ఏప్రిల్ 09 :
చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం ఇస్లాంపూర్ లో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట, ఉప్పరమల్యాలలో పోచమ్మ బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం పోచమ్మ బోనాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నెత్తిన బోనమెత్తి గ్రామస్తులతో కలిసి పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,ముద్దం జమున నగేష్ ,వంగ శ్రీధర్ గౌడ్, దోమకొండ మహేష్, కర్ర బాపు రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీకొండ మధు, పెంచాల చందు, ముచ్చె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూమి ముమ్మాటికి బండి చంద్రయ్య కుమారులకు చెందుతుంది అంటున్న గ్రామస్తులు. భూమి మాది అని అడ్డదారిలో వస్తే గ్రామస్తులే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుంది.



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 9
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ ఏజెన్సీ ప్రాంతాల్లో భూమి సమస్య అతి తీవ్రమైనదిగా ఉన్నది ఈ ప్రాంతంలో గిరిజన చట్టాలు ఉండటం వల్ల గిరిజనేతలకు సంబంధించి భూములు వాళ్ళ ఆధీనంలో ఉన్నప్పటికీ పట్టాలుగాని కారణంగా ఇదే అదునుగా కొందరు భావించి తాతల ముత్తాతల నాడే అమ్ముకున్న భూములకు మావి అని తిరగబడే సంస్కృతి ఏజెన్సీలో కొనసాగుతున్నది ఈ విషయంలో రాజకీయ పార్టీలు ఇరువర్గాలను కూర్చోబెట్టి రాజీ చేయటం కొనసాగిస్తున్నారు. అమ్ముకున్న భూమి కోసం తిరగబడుతున్నారు ఇలాంటి సమయంలో గ్రామస్తులు అందరూ న్యాయవైపు ఉండే విధంగా అందరూ ఏకమై గత 60 ఏళ్లుగా సాగులో ఉన్న వ్యక్తికే భూమిపై హక్కు ఉన్నదని దీని జోలికి రావద్దని గ్రామస్తులందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు భూమివద్దకు వద్దకు వెళ్లి 1963 నుండి సాగులో ఉన్న వ్యక్తికి మద్దతు తెలిపారు. సర్వేనెంబర్ 153 లో ఐదు ఎకరాల 35 గుంటల భూమి ఉండగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు 1963 లో కండపినేని వెంకటరత్నం కుమారులు నాగేశ్వరావు వెంకటేశ్వర్లు దగ్గర నుండి ఈ భూమిని బండి చంద్రయ్య కొనగా వారి వారసులు బండి కోటయ్య బండి సైదులు భూమిలో మామిడి తోటలు వేశారు దాదాపు 40 ఏళ్లు మామిడి తోట ఉండగా ఏనాడు కూడా ఈ భూమి మాది అని ఏ వ్యక్తి రాలేదు కానీ గత సంవత్సరం నుండి ఈ భూమిపై మాకు హక్కులు ఉన్నాయని విశ్వపతి వెంకటయ్య కుమారుడు వెంకటనారాయణ ఇబ్బంది ఇబ్బంది పెడుతున్నాడు కోటయ్య సైదులు నాలుగు ఐదు సంవత్సరాల క్రితమే మామిడి తోటను పూర్తిగా తొలగించి ఆ ఆ భూమిలో పత్తి పెసర్లు వేయటం కొనసాగిస్తుండగా ఆ పంటను ధ్వంసం చేయటం కొనసాగిస్తున్నారు గిరిజన చట్టాల వల్ల ఇతరులకు పట్టా కావడం కొంత ఇబ్బందికరంగా ఉంది 1963 లో కొనుగోలు చేసినప్పటికీ కోటయ్య సైదులు పట్టాలు చేయించుకోలేదు దీనిని ఆసరా చేసుకుని వెంకటనారాయణ తప్పుడు పద్ధతుల్లో భూమిపై కన్నేశాడు రెవెన్యూ అధికారులపై కూడా ఒత్తిడి తెస్తున్నాడు ప్రస్తుతం కోర్టులోనే ఉంది ఇది ఇలా ఉండగా గ్రామాలలో వాస్తవ విషయాలు ప్రజలందరికీ తెలుస్తాయి గత 60 ,70 సంవత్సరాలుగా గ్రామాల్లో ఉన్నటువంటి గ్రామస్తులందరూ ఈ భూమికి సంబంధించి ఏకాయప్రాయంతో ఉన్నారు ఈ భూమిపై సర్వహక్కులు బండి కోటయ్య బండి సైదులుకే ఉన్నాయని ఎందుకంటే 63 నుండి వారి తాతల తండ్రుల నుండి వంశపారంపర్యంగా ఈ భూమిని సాగు చేసుకుంటున్నారని అందుకు తామే సజీవ సాక్ష్యం అని ఇలాంటి భూమిపై భూమి మాది అని ఈ గ్రామాల్లో లేనటువంటి వ్యక్తి వచ్చి తిరగబడటం అనేది న్యాయం కాదని ఈ విషయంలో తామంతా కోటయ్య సైదులుకే మద్దతిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు.ఈ విధానం కనుక కొనసాగితే ఏజెన్సీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిజనేతరులు తమ భూములను వదులుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు గిరిజన చట్టాలు రాకముందు కొనుగోలు చేసిన భూలపై కూడా ఇలా తిరగబడితే ఎలా అని ప్రశ్నించారు కోటయ్య సైదులకు మద్దతుగా గంధం పెల్లి కొత్తపేట గ్రామాలకు చెందిన గిరిజనులు గిరిజనేతరులు కుల సంఘాలు ముందుకు వచ్చి తామంతా మీకు అండగా ఉంటామని ఈ భూమి విషయంలో ఎవరు వచ్చినా భయపడాల్సిన పనిలేదని ఈ భూమి ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోమని ఈ విషయంలో భూమి నాది అని అక్రమ పద్ధతుల్లో ముందుకు వస్తున్న విశ్వపతి వెంకటనారాయణ తన మనసు మార్చుకుని గ్రామస్తులకు మద్దతుగా ఉండాలని అదేవిధంగా 1963 నుండి సాగులో ఉన్న కోటయ్య సైదేలకే ఆ భూమిని వదిలివేయాలని కోరారు ఈ భూమి సేవలో ఇతర పార్టీల సంబంధించిన వారు గానీ వెంకటనారాయణ మద్దతుగా ఉన్నవారు గానీ నేరుగా గ్రామానికి రావాలని బహిరంగ విచారణ జరిపించాలని ఈ విచారణలో భూమికి సంబంధించి గత అనేక సంవత్సరాలుగా ఎవరి ఆధీనంలో ఉందో ఎవరు సాగు చేస్తున్నారో అనే విషయాలపై బహిరంగ విచారణ చేపడితే నిజాలు వెలుగులోకి వస్తాయి ఒకవేళ విచారణలో వెంకటనారాయణ సాగులో ఉండి ఉంటే వెంకటనారాయణకే చెందుతుంది అలా కాకుండా కోటయ్య సైదులు భూమిని సాగు చేసుకుని ఉంటూ పంటలు పండించుకుంటుంటే ఆ ఆ విషయాలకు సంబంధించి కూడా విచారణలో వీరిద్దం తేలితే వీరికే చెందుతుంది ఈ విషయంలో బహిరంగ విచారణ జరిపి తీర్చడమే చేపట్టాలని అలా కాకుండా అడ్డదారిలో వచ్చి ఇబ్బంది పెడతామంటే గ్రామం చూస్తూ ఊరుకోదని న్యాయం ఎటువైపు ఉంటే దానివైపే గ్రామ ఉంటుందని వారికి తమ మద్దతు ఉంటుందని తేల్చి చెప్పారు.

# లంబాడిపల్లెలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన

**- మూడు రోజులపాటు కళాకారుల ఆట,పాట,మాట..**
**-శ్రీ రాములవారి పట్టాభిషేకం, సీత స్వయంవరం,రావణ వేద సన్నివేశంలో అద్భుత ప్రదర్శన...**





చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో శ్రీరామ నావమిని పండుగను పురస్కరించుకొని మూడు రోజులపాటు ప్రదర్శించినచిరుతలరామాయణం నాటక సన్నివేశం మండల ప్రజలను ఎంతగానో ఆకట్టుకునే ఆలోచింపజేసింది.మూడు రోజులపాటు జరిగిన చిరుతల రామాయణంలో సీతా స్వయంవరం,రావణ వ్యధ, శ్రీరాముల వారి పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానోఆకట్టుకున్నాయి.శ్రీరాముడి వేషధారణలో చందబోయిన సంపత్ యాదవ్, దశరథుడి వేషధారణలోచందబోయినమల్లయ్య,లక్ష్మణుడివేషధారణలోచందబోయినశ్రీనివాస్,తదితరులుతమవేషధారణతోఆకట్టుకున్నారు.
దశాబ్దాల కాలంగా కళను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.
ఈ సందర్భంగా పలువురు హాజరై ప్రాచీన కళలను సంస్కృతి సంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు. నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతున్న నేటి సమాజానికి చిరుతల రామాయణం లాంటి నాటక ప్రదర్శన ఎంతో మేలుకొల్తుందని వివరించారు.
రామాయణం మహాభారతం మానవ జీవనంలో భాగం అని ఇలాంటి కళలు చరిత్ర భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఇలాంటి నాటకాలకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకు సహకరించిన గ్రామస్తులకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్క నాగరాజు, పింగిలి అభిలాష్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి, సామంతుల రమేష్,గోనెల తిరుపతి, మోరపల్లి సంపత్ రెడ్డి, కాటం హనుమంత రెడ్డి, కయ్యం రవీందర్,జీల రేవంత్, బండారుపల్లి వెంకటేశం,నక్క ఓదెలు యాదవ్,అశోక్,హన్మడ్ల కనకా రెడ్డి, జంగా రమణారెడ్డి, నల్లల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని తమ తమ పాత్రల్లో జీవించారు.

# పన్నుల సేకరణలో వనపర్తి పురపాలిక సిబ్బంది పనితీరు బెష్ ఎన్ వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ వనపర్తి





వనపర్తి జిల్లా ఏప్రిల్ 09 జనసముద్రం:
గతేడాదితో పోలిస్తే భారీగా పన్నుల వసూళ్ల ఫలితంగా పెరిగిన మున్సిపాలిటీ ఆదాయం 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 లో రూపాయలు కోటికి పైగా అదనంగా వసూలు చేసిన సిబ్బంది. 2023-24 లో రూ. 4.43 కోట్లు ఆస్తి పన్ను వసూలు కాగా, 2024-25 లో రూ.5.55 కోట్లు వసూళ్లు కాబడినవి, మున్సిపాలిటీ ఆదాయం పెంచడంలో శ్రమించిన సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందన. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలులో సిబ్బంది 2024-25 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచారు. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 లో ఆస్తి పన్నులు రూపాయలు కోటికి పైగా అదనంగా వసూలు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచారు. అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యంలో 50.78% లక్ష్యాని సాధించగలి.నల్ల పన్నుల విషయానికి వస్తే 2023-24 లో రూ. 35.63 లక్షలు వసూలు కాగా, 2024-25 లో రూ.1.27 కోట్లు వసూళ్లు చేసి, మొండి బకాయిలను రాబట్టారు. మొత్తంగా చూస్తే సెల్ఫ్ అసెస్మెంట్లు, ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, తై బజార్ వేలం, దుకాణాల అద్దెలు, భవన అనుమతులు, మొత్తం కలిపి రూ. 11.29 కోట్ల వసూలుచేసిమున్సిపాలిటీకిఆదాయాన్నిసమకూర్చారు .ఈ ఏడాది పన్నుల వసూళ్లు చేయడంలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మిగతా మున్సిపల్ సిబ్బంది బాగా శ్రమించారు. 19 బృందాలను ఏర్పాటు చేసి పన్నుల బకాయి దారులు అందరికీ నోటీసులు అందజేయడం, మైక్ ఆటోల ద్వారా అనౌన్స్మెంట్ చేయించడం, వినియోగదారుల ఫోన్లకు బల్క్ మెసేజ్లు పంపించడం వంటివి చేయడం జరిగింది. ఇవే కాకుండా పట్టణం యందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, శానిటేషన్ వాహనాల ద్వారా పన్ను చెల్లింపుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. పన్నుల వసూళ్లలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ఉదయం నుంచి రాత్రి దాకా బాగా శ్రమించడం జరిగింది. వారికి అభినందనలు.

# వరి ధాన్యంలో తేమ శాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలి







**- వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి**

**- ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు,సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలి**

**-ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

**-వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**

వనపర్తి జిల్లా ఏప్రిల్ 09 జనసముద్రం: కొత్తకోట మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం వెల్టూర్లో ఉన్న ఏఎంసి ధాన్యం గోడౌన్ సందర్శించి పరిశీలించారు. ధాన్యం స్టోర్ చేయడానికి కావాల్సిన పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలోసివిల్ సప్లై డీఎం జగన్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఇమినేషన్, ట్రైనింగ్ కార్యక్రమాన్ని సందర్శించిన వనపర్తి జిల్లా వైద్యాధికారి





**-వ్యాక్సిన్లు పొందని పిల్లల ఇంటింటిని సందర్శించి వారి వివరాలను సేకరించాలి**

**-వ్యాక్సిన్లు పొందని గర్భవతులకు, పిల్లలకు వ్యాక్సిన్ అందించుటకు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన**

**-వనపర్తి జిల్లా వైద్య అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాస్**

వనపర్తి జిల్లా ఏప్రిల్ 09 జనసముద్రం: ప్రత్యేక ఇమినేషన్ కార్యక్రమం ట్రైనింగ్ ను వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లే డాక్టర్ శ్రీనివాసులు, వనపర్తి జిల్లా ఇమ్యూనియేషన్ అధికారిని డాక్టర్ పరిమిల ఈ ప్రత్యేక వ్యాక్సిన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మొదటి దశ ఏప్రిల్ 21 నుంచి 28 వరకు, రెండవ దశ మే 21 నుంచి 28 వరకు, మూడవ దశలో జూన్ 23 నుంచి 30 వరకు నిర్వహిస్తారని వారు తెలిపారు. తప్పిపోయిన క్రమం తప్పకుండా వ్యాక్సిన్లు పొందని పిల్లలను ఇంటింటిని సందర్శించి వారి వివరాలను సేకరించి, వ్యాక్సిన్లు పొందని గర్భవతులకు, పిల్లలకు వ్యాక్సిన్ అందించుటకు కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం రూపకల్పన చేయాలని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లే డాక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు.













Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram